Email:prajamantalu@gmail.com
# ప్రజా మంటలు
www.prajamantalu.com
సంపుటి: 4 సంచిక: 158
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శుక్రవారం 15, డిసెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కోలుకున్న మాజీ సీఎం కెసిఆర్



2లో..

## స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



- సాదరంగా ఆహ్వానించి సీట్లో కూర్చోబెట్టిన సభ్యులు
- ప్రజా సమస్యలపై చర్చకు స్పీకర్ ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్ష
- అభినందిస్తూ సిఎం రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు,కెటిఆర్‌ల ప్రసంగం

**హైదరాబాద్,డిసెంబర్14 :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం అసెంబ్లీలో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ పేరును ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీ ఓవైసీ అధికా రికంగా ప్రకటించారు. అనంతరం ఆయన స్పీకర్ స్థానంలో ఆశీనుల య్యారు. స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌ను సీఎం రేవంత్ రెడ్డి , మం త్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నేతలు సాదరంగా ఆహ్వానించి కూర్చో బెట్టారు. అనంతరం అభినందనలు తెలిపారు. అనంతరం వరుసగా ఎమ్మెల్యేలు స్పీకర్ చైర్ వద్దకు వచ్చి ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం స్పీకర్‌కు ధన్యవాదాల తీర్మానంపై సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన్ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టి పుష్పగుచ్ఛం అందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ శాసనసభాపతిగా ఎన్నికైన తొలి దళిత నేతగా గడ్డం ప్రసాద్ కుమార్ మిగతా 3లో..

## తెలంగాణలో పలువురు
# ఐఎఎస్‌ల బదిలీ

- ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండిగా ముర్తుజా
- హెచ్‌ఎండిఎ కమిషనర్‌గా ఆమ్రపాలీ
- వైద్యారోగ్యశాఖ కార్యదర్శిగా శైలజారామయ్యర్
- డిప్యూటీ సీఎం ఓఎస్డీగా కృష్ణ భాస్కర్



**హైదరాబాద్,డిసెంబర్14 :** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన రేవంత్ రెడ్డి సర్కారు.. ఇప్పటివరకు ఉన్న అధికారులకు స్థాన చలనం కల్పిస్తోంది. ఈ క్రమంలోనే.. ఇన్ని రోజులు సరైన గుర్తింపు లభించిన అధికారులకు కీలక బాధ్యతలు అప్పజెప్తోంది. ఇప్పటికే.. రాష్ట్రంలోని పలువురు ఐపీఎస్‌లకు స్థాన చలనం కల్పించిన విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు పలువురు ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ రేవంత్ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిన విద్యుత్ శాఖలోనూ కీలక మార్పులు చేసింది. ట్రాన్స్‌కో జన్కో సీఎండీగా ఉన్న ప్రభాకర్ రావు రాజీనామా చేయటంతో.. ఆ స్థానంలో సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీని నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు.. కేంద్రం సర్వీసుల నుంచి తిరిగి తెలంగాణకు వచ్చిన ఆమ్రాపాలి కాటాకు రేవంత్ సర్కార్ కీలక బాధ్యతలు అప్పగించింది. తెలంగాణలో పలువురు ఐఎఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి, మూసీ అభివృద్ధి సంస్థ ఇంచార్జి ఎండీగా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా బీ గోపి నియామకం అయ్యారు. ఇంధన శాఖ కార్యదర్శిగా రిజ్వి, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా రిజ్వికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ట్రాన్స్‌కో సంయుక్త ఎండీగా సందీప్ కుమార్ ఝా, డిప్యూటీ సీఎం ఓఎస్డీగా కృష్ణ భాస్కర్, దక్షిణ డిస్కమ్ సీఎండీగా ముషారఫ్ అలీ, ఉత్తర డిస్కం సీఎండీగా కర్ణాటి వరుణ్ రెడ్డి నియామకం అయ్యారు. వరంగల్ జిల్లా తొలి మహిళా కలెక్టర్‌గా సేవలందించిన ఆమ్రాపాలి.. డిప్యూటేషన్ మీద కేంద్రానికి వెళ్లారు. 2020 నుంచి పీఎంఓ ఆఫీసులో డిప్యూటీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. అయితే.. ఆమె సేవలు 2026 వరకు ఉండగా.. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు. ఈ క్రమంలోనే.. రేవంత్ రెడ్డి సర్కార్ ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించారు. అయితే.. సీఎంఓ ప్రత్యేక కార్యదర్శిగా స్మితా సబర్వాల్ వ్యవహరించగా.. ఆమె స్థానంలో ఆమ్రాపాలి నియమించనున్నారన్న ప్రచారం జరిగింది. అయితే.. ఇప్పుడు హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా నియమించింది ప్రభుత్వం.

## 14మంది ఎంపిలపై
# సస్పెన్షన్ వేటు



### శీతాకాల సమావేశాలు ముగిసే వరకు అమలు

**న్యూఢిల్లీ,డిసెంబర్14 :** పార్లమెంట్‌లో 14 మంది ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. అనుచితంగా ప్రవర్తించినందుకు గాను వీరిని శీతాకాల సమావేశాలు పూర్తయ్యేదాకా సభ నుంచి సస్పెండ్ చేశారు. తొలుత ఐదుగురిని సస్పెండ్ చేయగా.. ఆ తర్వాత మరో 9 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం జరిగింది. వీరిలో కాంగ్రెస్ నుంచి 9 మంది, సీపీఎం నుంచి ఇద్దరు, డీఎంకే నుంచి ఇద్దరు సీపీఐ నుంచి ఒకరు ఉన్నారు. సభాపతి ఆదేశాలను పూర్తిగా ఉల్లంఘించారనే కారణంగానే వీరిపై చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. మొదట ప్రతాపన్, హిబీ ఈడన్, జోతి మణి, రమ్యా హరిదాస్, డీన్ కురియాకోస్ సస్పన్షన్‌కు గురయ్యారు. ఈ ఐదుగురు సభాపతి ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రవర్తించిన తీరును తీవ్రంగా పరిగణిస్తూ ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషీ పేర్కొన్నారు. ఈ తీర్మానం ఆమోదం పొందాక సభను 3 గంటలకు వాయిదా వేయడం జరిగింది. సభ ప్రారంభం అవ్వగా.. విపక్ష సభ్యులు మళ్లీ ఆందోళనకు దిగారు. దీంతో.. బెన్నీ బెహనన్, వీకే శ్రీకందన్, మహమ్మద్ జావెద్, పీఆర్ నటరాజన్, కనిమొళి, కె.సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ పార్థిబన్, ఎస్ వెంకటేశన్, మాణికం ఠాగూర్‌ను సస్పెండ్ చేస్తూ.. ప్రహ్లాద్ జోషీ మరోసారి తీర్మానం ప్రవేశపెట్టగా, దీనికి సభ ఆమోదం తెలిపింది.లోక్‌సభలో భద్రతపై స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సూచనలు అడిగారని.. ఈ అంశంపై రాజకీయాలు చేయొద్దని ప్రతిపక్షాలకు మిగతా 3లో..

## మెట్రో మార్గంలో మార్పులు



- రాయదుర్గం- ఎయిర్‌పోర్టు ప్లాన్ రద్దు
- కొత్త భవనాల నిర్మాణం ఉండదన్న సిఎం
- అందరితో చర్చించి అవసరమైనప్పుడు శ్వేత పత్రాలు
- నేటి గవర్నర్ ప్రసంగానికి కేబినేట్ ఆమోదం

3లో..

## నేనెక్కడికీ వెళ్లడం లేదు.. తెలంగాణలోనే ఉంటాను

2లో..

# బాధ్యతలు స్వీకరించిన పలువురు మంత్రులు

- ఛాంబర్‌లో చేరిన డిప్యూటి సిఎం భట్టి
- ఆర్టీసీ,ఆరోగ్యశ్రీ, విద్యుత్ సబ్సిడీలకు నిధులు విడుదల
- తొలి విడతలోనే నిధులు విడుదల చేస్తే భట్టి సంతకాలు
- పొంగులేటి, శ్రీధర్ బాబు, సీతక్కలు కూడా బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్,డిసెంబర్14 :** తెలంగాణ మంత్రులు పలువురు గురువారం ఛాంబర్‌లలో ప్రవేశించారు. ప్రత్యేక పూజలు చేసి సచివాలయంలో తమకు కేటాయించిన కార్యాలయాల్లో చేరారు. ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వ శాఖల బాధ్యతలను డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క స్వీకరించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సబ్సిడీని 374 కోట్ల రూపాయలు ఆర్టీసీకి విడుదల చేస్తూ డిప్యూటీ సిఎం భట్టి తొలి సంతకం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా 298 కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య శాఖకు విడుదల చేస్తూ రెండవ సంతకం చేశారు. విద్యుత్ సబ్సిడీ 996 కోట్ల రూపాయలు విడుదల ఫైలుపై సంతకం చేశారు. సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల కొరకు 75 కోట్ల రూపాయలు వివిధ శాఖల మంజూరుకు సిఫారసు చేసిన ఫైలుపై సంతకం చేశారు. ఈ సందర్భంగా అధికారులు, పలువురు నేతలు భట్టికి అభినందనలు తెలిపారు. అలాగే రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలు నాయక్, ఆది శ్రీనివాస్, యశస్వినీ రెడ్డి తోపాటు పలువురు సీనియర్ నాయకులు అభినందించారు. మాజీ ఎంపి రేణుకా చౌదరి, రామసహాయం సురేందర్ రెడ్డి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ కె. అశోక్ రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజ మౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జేడీలు జగన్, శ్రీనివాస్, వెంకట రమణ, డీడీ లు మధుసూధన్, హాష్మి, రాజా రెడ్డి, సీఐఈ రాధా కిషన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బీఆర్ మిగతా 3లో..







## ప్రజానాడి




## జడ్పీ ఛైర్‌పర్సన్‌గా
# కోవ లక్ష్మి రాజీనామా

### ఎమ్మెల్యేగా గెలవడంతో నిర్ణయం

**ఆసిఫాబాద్,డిసెంబర్14 :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాపరిషద్ చైర్‌పర్సన్ పదవికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి రాజీనామా చేశారు. దీంతో ఆమె స్థానంలో జడ్పీ చైర్మన్‌గా కోనేరు కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మి విజయం సాధించిన విషయం తెలిసిందే. 1995లో తిర్యాణి మండలం పండిగి మాదర ఎంపీటీసీ స్థానానికి మొదటిసారి నిలబడి గెలిచింది. 2001లో పండిగి మాదర నుంచి మరోసారి ఎంపీటీసీగా గెలిపొందింది. 2002లో తిర్యాణి మండల ఎంపీపీగా సేవలు అందించారు. అనంతరం ఆసిఫాబాద్ పట్టణ సర్పంచ్‌గా 2006లో గెలుపొందారు. మరోసారి 2013లోనూ ఆసిఫాబాద్ సర్పంచ్‌గా గెలిపొందారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో 2014లో మొదటిసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఏడాది పాటు తెలంగాణ ప్రభుత్వ పార్లమెంటరీ కార్యదర్శి పని చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 171 ఓట్లతో ఓటమిని చవి చూశారు. 23 యేండ్లపాటు ఓటమి లేకుండా ఏ ఎన్నికలు వచ్చినా విజయమే ఆమె సొంతం అయ్యింది. మొదటి సారి ఓటమి కావడంతో నిరాశలో ఉండగా, కేసీఆర్ స్వయంగా జడ్పీ చైర్‌పర్సన్‌గా ప్రకటించారు. 2019 జూన్‌లో జరిగిన ఎన్నికల్లో జడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం కుమ్రంభీం జిల్లాకు జడ్పీ చైర్‌పర్సన్‌గా ప్రాతినిథ్యం వహిస్తున్న క్రమంలో ముడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి 22,810 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్యాంనాయక్‌పై గెలుపొందారు.

## పార్లమెంట్ ఘటనపై
# ఉపా కింద కేసు నమోదు

- 8మంది భద్రతా సిబ్బందిపై వేటు
- ఘటన వెనక ఆరుగురు వ్యక్తుల ప్రమేయం
- ఐదుగురి అరెస్ట్..మరొకరి కోసం గాలింపు
- పార్లమెంట్ వద్ద భద్రత మరింతగా పెంపు



**న్యూఢిల్లీ,డిసెంబర్14 :** పార్లమెంట్‌లో బుధవారం జరిగిన ఘటనపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. లోక్‌సభ నడుస్తుండగా విజిటర్స్ గ్యాలరీ నుంచి ఓ యువకుడు సభలోకి దూకి యెల్లో కలర్ స్మోక్ వదిలాడు. అయితే అతన్నిఎంపీలు పట్టుకొని భద్రతా సిబ్బందికి అప్పగించారు. భద్రతా వైఫల్యానికి కారణమైన 8 మందిపై అధికారులు చర్యలు చేపట్టారు. వారిని సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ప్రదీప్, రాంపాల్, అరవింద్, గణెళిశ్, నరేంద్ర, అనిల్, విమిత్, వీరదాస్ ఉన్నారు. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు ఉపా కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీని వెనక ఆరుగురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే ఐదుగురిని అరెస్టు చేయగా.. ఓ వ్యక్తి పరారీలో మిగతా 3లో..

## తెలుగు రాష్ట్రాల్లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,డిసెంబర్14 :** తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. చలి తీవ్ర విపరీతంగా పెరిగింది. మరో మూడు నాలుగు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ చెబుతోంది. తర్వాత రెండుమూడు రోజుల వ్యవధిలో మళ్లీ చలి తీవ్రత పెరుగుతుందని అంటున్నారు. చలిగాలులు కూడా వీటికి జతకలిసే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు 28 డిగ్రీల నుంచి 31 డిగ్రీల మధ్య ఉంటోంది. రాత్రి ఉష్ణోగ్రతలు మరింత దిగువకు పడిపోయాయి. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మెదక్, పటాన్‌చెరు, ఆదిలాబాద్, రామగుండంలో 15 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు రిజిస్టర్ అవుతున్నాయి. నిజామాబాద్, హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, భద్రాచలంలో 20 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.

## కామారెడ్డి షాపింగ్ మాల్‌లో అగ్నిప్రమాదం

**కామారెడ్డి,డిసెంబర్14 :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. స్థానిక అయ్యప్ప షాపింగ్ మాల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ తర్వాత మంటలు మాల్‌లోని మిగతా అంతస్థులకు చేరాయి. అర్ధరాత్రి ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనకు గురై పరుగులు తీశారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జేసీబీ సహాయంతో మాల్ షట్టర్లను తొలగించారు. ఉదయం 7 గంటల వరకు రెండు అంతస్తుల్లో మంటలను అదుపులోకి తీసుకురాగా.. మిగతా రెండు అంతస్తుల్లోని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అయితే, భారీగా అగ్నికీలలు ఎగిసిపడుతుండడంతో మంటలను అదుపు చేయడం కష్టంగా మారింది. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. ప్రమాదంలో రూ.కోట్ల విలువైన సామగ్రి కాలిబూడిదైందని మాల్ నిర్వాకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టిటిడి నిధులపై కన్నేసిన జగన్ ప్రభుత్వం

### రాష్ట్రం దివాళా తీయడంతో స్వామి నిధులకు ఎసరు

### బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్14 :** టీటీడీ ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ధార్మిక క్షేత్రమని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. భక్తులు తమ ఇష్టదైవంపై నమ్మకంతో ఇస్తున్న కానుకలను దోచేందుకు జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. హిందువుల ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి అని.. భక్తుల కానుకలతో నడిచే ఏకైక దేవస్థానం టీటీడీ అని చెప్పుకొచ్చారు. రూపాయి కూడా ప్రభుత్వం నుంచి టీటీడీ ఖజానాకు రాదన్నారు. గత కొన్ని ఏళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం టీటీడీ నిధులపై కన్నేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిందని.. అందుకు జగన్మోహన్ రెడ్డి కన్ను టీటీడీ ఖజానాపై పడిందన్నారు. టీటీడీ నిధులను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచిది కాదని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తుందన్నారు. శ్రీవారి భక్తులను కలుపుకొని అనేక ఏళ్ళ నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. తిరుపతిలో శానిటేషన్ పేరిట 100 కోట్ల రూపాయలు టీటీడీ నిధులు ఖర్చు పెట్టే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీ నిధులు వినియోగిస్తున్నారన్నారు. ఇది చైర్మన్ కరుణాకర్ రెడ్డి కుమారుడుని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు తిరుపతికి టీడీపీ నిధులు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ అయిన తర్వాత మూడు నెలల్లో రూ.200 కోట్ల పైన నిధులను ఖర్చు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఇవన్నీ జరుగుతున్న తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని ముసి ముసి నవ్వులు నవ్వుకుంటున్నారు మంచిది కాదని భానుప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు.

## ఓయూలో విద్యార్థుల ఆందోళన

### అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్14 :** ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద గురువారం విద్యార్థుల ఆందోళనకు దిగారు. ఓయూ లైబ్రరీ నుండి పరిపాలన భవనం వద్దకు విద్యార్థులు ర్యాలీగా వచ్చారు. పరిపాలనా భవనానికి ఉన్న ముళ్ళ కంచెలు తొలగించా లని విద్యార్థులు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. ఇకనైనా ఓయూ వీసీ నియంతృత్వ పాలన విడాలని డిమాండ్ చేశారు. కాగా.. పరిపాలన భవన్ లోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. సమాచారమందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేశారు. లోనికి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. అలాగే విద్యార్థులు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. ఈ క్రమంలో విద్యార్థులు ముందుకు రావడంతో పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

### ఇదే విషయాన్ని చెప్పాను తప్ప మరోటి కాదు

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హైదరాబాద్,డిసెంబర్14 :** కాంగ్రెస్‌పై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ బొటాబొటీ మెజార్టీతో పాటు, ఆ పార్టీలో కలహాలు సహజమే అన్న రీతిలో తాను వ్యాఖ్యలు చేశానని అన్నారు. అ యితే వాటిని తప్పుగా ప్రచురించారని అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు బొటాబొటీ మెజార్టీ ఉందని.. కాంగ్రెస్‌లో గ్రూప్స్ కామన్ అని అన్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి కూడా వాళ్ళ హామీలకు సహకరించ దన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. బలమైన ప్రతిపక్షం ఉంద న్నారు. మీరు బాగా పని చేయాల్సి ఉందని నేను చెప్పాను. మేము అన్న దాన్ని వక్రీకరించి కాంగ్రెస్ వాళ్ళే ఎక్కువ ప్రచారం చేసుకుంటున్నారు. వాళ్ళ మీద వాళ్ళకే నమ్మకం లేదు. భయ పడు తున్నారు. అందుకే మేము ఒకటి మాట్లాడితే వాళ్ళు ఒకటి ప్రచారం చేసుకుంటున్నారని అంటూ కడియం శ్రీహరి పేర్కొన్నారు. అయినా హామీలు ఇచ్చింది వారు.. అమలు చేయాల్సింది కూడా వారేనని అన్నారు. ప్రభుత్వంలోకి రాగానే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పారు గనక నిలబెట్టుకోవాలని తాము అడగడంలో తప్పులేదన్నారు.

## శ్రీకృష్ణ జన్మభూమి కేసులో కీలకమైన పరిణామం

### ఆద్గాలో సర్వేకు అలహాబాద్ హైకోర్టు అనుమతి



**అలహాబాద్,డిసెంబర్14 :** మధుర శ్రీకృష్ణ జన్మభూమి కేసులో అత్యంత కీలకమైన పరి ణామం చోటు చేసుకుంది. మధురలోని షాహీ ఈద్గా కాంప్లెక్స్‌లో సర్వే నిర్వహించేందుకు అలహాబాద్ హైకోర్టు అనుమతి ఇచ్చింది. హిందూ పక్షం 'శ్రీ కృష్ణ విరాజ్‌మాన్' తరపున దాఖలైన పిటిషన్ పరిశీలించి కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేర కు గురువారం కీలకమైన ఆదేశాలను జారీ చేసింది.ముగ్గురు న్యాయవాదులను కమిషనర్లుగా నియమిస్తూ కోర్టు నిర్ణయించింది. వివాదాస్పద మసీద్ కాంప్లెక్స్‌లో సర్వే చేపట్టాలంటూ అలహాబాద్ హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ మయాంక్ కుమార్ జైన్ ఆదేశాలు జారీ చేశారు. 'శ్రీ కృష్ణ విరాజ్‌మాన్' తరుపున దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఆదేశాలు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించి మధుర డిస్ట్రిక్ట్ కోర్టు నుంచి బదిలీ అయిన మొత్తం 18 పిటిషన్లను హైకోర్టు పరిశీలిచింది. మధుర డిస్ట్రిక్ట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు అన్నింటినీ అందించాలని హైకోర్టు కోరింది. షాహీ ఈద్గా మజీద్ కాంప్లెక్స్‌లో అడ్వకేట్ కమిషనర్‌తో సర్వే చేయించాలంటూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు అనుమతించిందని హిందూ పక్షం తరపున వాదనలు వినిపించిన విష్ణు శంకర్ జైన్ చెప్పారు. సర్వేలో అనుసరించాల్సిన పద్ధతులను ఈ నెల 18న ఖరారు చేయనున్నట్టు వెల్లడించారు. కాగా శ్రీకృష్ణుడి మందిరాన్ని కూలగొట్టి షాహి ఈద్గా మసీదు నిర్మించారన్న పిటిషనర్ల వాదనను అలహాబాద్ హైకోర్టు పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుండగా.. తీర్పు రానుండడం చాలా మంచి విషయమని, సర్వే చాలా కీలకమవుతుందని అయోధ్యలోని శ్రీరామ్ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ గురువారం ఉదయం వ్యాఖ్యానించారు. సర్వేలో వాస్తవాలు బయటపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు.

# నేనెక్కడికీ వెళ్లడం లేదు..

# తెలంగాణలోనే ఉంటాను

- విమర్శకులకు స్మితా సబర్వాల్ ట్వీట్ సమాధానం



**హైదరాబాద్,డిసెంబర్14 :** కేంద్ర ప్రభుత్వానికి డిప్యుటేషన్‌పై వెళ్తున్నారంటూ వస్తున్న ఫేక్ వార్తలను సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కొట్టిపారేశారు. స్మితా తన ట్విట్టర్‌లో స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం ఏ బాధ్యత ఇచ్చినా తీసుకుంటానని వివరణ ఇచ్చారు. తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్‌గానే విధులు నిర్వహిస్తానని స్మితా పేర్కొన్నారు. తెలంగాణ ప్రయాణంలో భాగమైనందుకు సంతోషంగా ఉందని చెప్పారు. సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు స్మితా సిఎంఓగా విధులు నిర్వహించడంతో పాటు కీలక బాధ్యతలు నిర్వర్తించిన విషయం విధితమే. ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆమె కలువకపోవడంతో కేంద్ర సర్వీసుల్లోకి వెళ్తున్నారని అనుమానాలు వ్యక్తమయ్యాయి. గత ప్రభుత్వంలో చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికి సీనియర్ ఐఏఎస్‌లు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లోకి వెళ్తారని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి పరోక్ష విమర్శలు చేశారు. దేశంలో మొత్తంలో హెలికాప్టర్‌లో వెళ్లి పనులను పరిశీలించడంతో ఏకైక ఆఫీసర్ ఆమేనని ఘాటుగా తన ట్విట్టర్ మురళీ స్పందించిన విషయం తెలిసిందే. మొత్తంగా స్మితా సబర్వాల్ వ్యవహారం వివాదాస్పదం అవుతోంది. గత ప్రభుత్వంలో సిఎంవో కార్యదర్శిగా పని చేసిన ఆమె తాజాగా కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక వారితో దూరంగా ఉంటున్నారు. కనీసం ముఖ్య మంత్రి అయిన రేవంత్‌ని కూడా ఆమె మర్యాదపూర్వకంగా కలవలేదని విమర్శలున్నాయి. ఆమె కేంద్ర సర్వీసుల్లోకి డిప్యుటేషన్ పై వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఆమె గురించి విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి స్పందించడం చర్చనీయాంశం అయింది. ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌ను కేంద్ర సర్వీసుల్లోకి పంపొద్దని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో చేసినవన్నీ చేసి కొత్త ప్రభుత్వం రాగానే కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లోకి వెళ్లి, ఇక్కడి తప్పుల నుంచి తప్పించుకోవడం కొంత మంది ఐఏఎస్‌లకు ఫ్యాషన్ అయిపోయిందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం వీళ్ళను కేంద్రానికి పంపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏం తప్పులు చెయ్యకపోతే ఎందుకు భుజాలు తడుముకోడం అని విమర్శించారు. దేశంలో హెలికాప్టర్ లో వెళ్లి పనులను పర్యవేక్షించే ఏకైక ఐఏఎస్ ఆఫీసర్ కూడా ఈమెగారే అంటూ ఆకునూరి మురళి స్మితా సబర్వాల్‌పై ఆరోపణలు చేశారు. అప్పటి ప్రభుత్వంలో చేసినవన్నీ చేసి కొత్త ప్రభుత్వం రాగానే కేంద్ర ప్రభుత్వంకు వెళ్లి ఇక్కడి తప్పులను తప్పించుకోడం ఫ్యాషన్ అయ్యింది కొంత మంది ఐఏఎస్ ఆఫీసర్లకు. తెలంగాణ ప్రభుత్వం వీళ్ళను కేంద్రంకు పంపకుండా చర్యలు తీసుకోవాలి. ఏం తప్పులు చెయ్యకపోతే ఎందుకు భుజాలు తడుముకోడం. దేశం మొత్తంలో హెలికాప్టర్‌లో వెళ్లి పనులను ఇన్‌స్పెక్షన్ చేసే ఏకైక ఐఏఎస్ ఆఫీసర్ ఈమె మాత్రమేనని ఆకునూరి మురళి ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ ఆకునూరి మురళి ట్వీట్ చేశారు.

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి

- ప్రజాభవన్‌ను స్కిల్ సెంటర్‌గా మారుస్తామన్నారు
- హామీల అమలుకు పోరాడుతామన్న బిజెపి ఎమ్మెల్యేలు



**హైదరాబాద్,డిసెంబర్14 :** కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీల అమలు జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడతామని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అధికారంలోకి రాగానే హామలు వెంటనే అమలు చేస్తామని ప్రకటించినందున అందుకు తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాలకు రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను స్టడీ సర్కిల్‌గా మారుస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌గా మారుస్తామని చెప్పింది వారే..ఇప్పుడు డిప్యూటీ సిఎంకు కేటాయించిందీ వారునని గుర్తు చేశారు. ఇకపోతే రైతు బంధులో కోత విదించడం సరైంది కాదన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ మాట్లాడుతూ.. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ముందు ప్రమాణం చేయమని ముందే చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలందరూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు ప్రమాణం చేశామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలతో అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల పాలు చేసి వెళ్ళిపోయారన్నారు. ఇచ్చిన గ్యారెనీటీలను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అమలు చేస్తుందని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలకు నిధులు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుంచి తెస్తారా? లేక ఇటలీ నుంచి తెస్తారా...? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.. ఆ పార్టీపై తమ యుద్ధం మొదలైందని రాజసింగ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ముందు ప్రమాణ స్వీకారానికి నిరాకరించడంతో తెలంగాణ అసెంబ్లీలో రాజా సింగ్, కొత్తగా ఎన్నికైన మరో ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేలు గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ప్రమాణం చేశారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన వెంటనే బీజేపీ ఎమ్మెల్యేలు సభకు హాజరై ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా ఏఐఎంఐఎం ఎమ్మెల్యే ఒవైసీని నియమిం చడాన్ని నిరసిస్తూ రాజా సింగ్‌తో పాటు మరో ఏడుగురు తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు డిసెంబర్ 9న సభా కార్యక్రమాలను బహిష్కరించారు. ఒవైసీ కంటే సీనియర్ సభ్యులు ఉన్నందున నిబంధనలను ఉల్లంఘించి ప్రొటెం స్పీకర్‌గా నియమించారని కాషాయ పార్టీ ఆరోపించింది. ఆయన నియామకంపై బిజెపి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాల ముసుగులో కొన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టడానికి ఉద్దేశపూర్వకంగా నిబంధనలను ఉల్లంఘించిం దని ఒక మెమోరాండంలో ఆరోపించింది. ప్రొటెం స్పీకర్‌గా ఒవైసీ నామినేషన్‌ను పక్కన పెట్టాలని, కొత్తగా ఏర్పాటైన అసెంబ్లీకి పూర్తిస్థాయి స్పీకర్‌ను ఎన్నుకునే పక్రియను నిలిపివేయాలని గవర్నర్‌ను కోరింది.

## కోలుకున్న మాజీ సిఎం కెసిఆర్

- నేడు యశోదా నుంచి డిశ్చార్జ్
- నందినగర్ ఇంటికి వెళ్లేందుకు నిర్ణయం



**హైదరాబాద్,డిసెంబర్14 :** తుంటి ఎముక గాయంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారం డిశ్చార్జ్ కానున్నారు. ఆయన ఆస్పత్రి నుంచి నేరుగా బంజారాహిల్స్ నందినగర్ లోని నివాసానికి వెళ్లనున్నట్లు సమాచారం. ఈ మేరకు వైద్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఎర్రవల్లి నివాసంలోని బాత్‌రూంలో జారిపడడంతో కెసిఆర్ ఎడమ తుంటికి తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. సోమాజిగూడలోని యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు శుక్రవారం రాత్రి తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం కెసిఆర్ ఆస్పత్రిలోనే ఉంటూ కోలుకుంటున్నారు. సుమారు 6 రోజులుగా యశోద ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్న కేసీఆర్ ఆరోగ్యం కాస్త కుదుట పడట ంతో ఆస్పత్రి వర్గాలు ఇంటికి వెల్లడానికి అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అయితే ఇప్పుడు కేసీఆర్ ఆరోగ్యం బాగానే ఉందని, భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం కేసీఆర్ ను డిశ్చార్జ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే కేసీఆర్ ప్రగతి భవన్ ను ఖాళీ చేసి ఫామ్ హౌస్ కు వెళ్లారు. అయితే వైద్య సేవల కోసం ఫామ్ హౌస్ దూరంగా ఉండటంతో.. ఆయన సిటీలోని తన ఇంట్లోనే ఉండాలని నిర్ణయించుకున్నారు. నందినగర్ లో ఇంటిని యుద్ధప్రాతిపదికన బాగు చేసినట్లుగా తెలుస్తోంది. హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకున్న కేసీఆర్ వాకర్ సాయంతో డాక్టర్ల పర్యవేక్షణలో నడుస్తున్నారు.హాస్పిటల్‌లోని తన రూమ్‌లో వాకర్‌తో కేసీఆర్ నడుస్తున్నారు. వేగంగా రికవర్ అవుతున్నారని తెలిపారు. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయిస్తామని, ఆయన మెడికల్‌గా స్టేబుల్‌గా ఉన్నారని, నార్మల్ ఫుడ్ తింటున్నారని చెప్పారు. మరికొన్ని రోజులు ఫిజియోథెరపీ చేయాల్సి ఉంటుందని, శరీరం ఇట్లాగే సహకరిస్తే వేగంగా ఆయన సొంతంగా నడిచే అవకాశం ఉంది. పరిస్థితి క్రమంగా మెరుగుపడుతూండటంతో ఇక ఆస్పత్రిలో ఉండాల్సిన అవసరం లేదని డాక్టర్లు భావిస్తున్నారు. ఆస్పత్రిలో ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున పరామర్శించేందుకు ప్రముఖులు వస్తున్నారు. వారితో యశోదాలో రోగులకు ఇబ్బంది ఎదురవుతోంది. రావొద్దని కూడా కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌కు ఆపరేషన్ నొప్పి తగ్గి, సాధారణ నొప్పి మాత్రమే ఉన్నదని, ఆయన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నారని వైద్యులు చెబుతున్నారు. సాధారణ ఆహారమే తీసుకుంటున్నారని పేర్కొన్నారు. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు కూడా చేయిస్తున్నామని చెప్పారు. మరికొన్ని రోజులు ఫిజియోథెరపీ కొనసాగించాల్సి ఉంటుందని ప్రకటించారు. వారం కిందట ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ జారిపడటంతో ఆయన్ను సోమాజిగూడలోని యశోద హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు తరలించారు. కేంద్రమంత్రిగా ఉన్న సమయమంలోనూ కేసీఆర్ ఓ సారి ఢిల్లీలో బాత్ రూంలో జారి పడ్డారు. దాంతో అప్పుడు కూడా ఆయనకు తుంటి ఆపరేషన్ జరిగింది. ఈ సారి రెండో వైపు ఆపరేషన్ జరిగింది. అయినా కేసీఆర్ మానసికంగా ధృడంగా ఉన్నారని.. ఆస్పత్రిలో పుస్తకాలు చదువుతున్నారని ఎంపీ సంతోష్ రావు తెలిపారు.

## కరాచీ బేకరీ గోడన్‌లో పేలిన సిలిండర్

### ప్రమాదంలో 15మంది కార్మికులకు గాయాలు

### ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్,డిసెంబర్14 :** హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్‌లోని కరాచీ బేకరీలో సిలిండర్ పేలింది. కరాచీ బేకరీ క్యాంటీన్లో ఒక్కసారిగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. దాదాపు 15 మందికి గాయాలవగా.. పలువురి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. తీవ్రంగా గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. కరాచీ బేకరీ గోడౌన్‌లో గురువారం జరిగిన అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన 15 మంది కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. గాయపడిన వారిలో ఎక్కువ మంది ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులేనని అధికారులు సీఎంకు తెలిపారు. గాయపడిన వారిలో ఎనిమిది మందిని కంచన్ బాగ్ డిఆర్డీఓ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శిని రేవంత్ ఆదేశించారు.

రాజకీయ జ్ఞానం లేకుండా మాట్లాడుతారా

## కెటిఆర్‌పై మంత్రి పొన్నం ఆగ్రహం



**కరీంనగర్,డిసెంబర్14 :** బిఆర్ఎస్ నేత, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లా డుతూ.. కేటీఆర్‌కు రాజకీయ జ్ఞానం లేదన్నా రు. మీ హయాంలో ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమా? సుధీర్ రెడ్డికి ఉన్న బుద్ధి కుడా నీకు లేదా. కడియంతో మీరే మాట్లాడించారా? ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేస్తున్నారు. ప్రజలు మార్పు కోరుకున్నారు. మీ హయాంలో రెండు శాఖల లెక్కలే కళ్ళు తిరుగుతున్నాయి. కవితను జైలుకు పంపుతా అన్న బండి సంజయ్ పరిస్థితి ఏందీ? మమ్మల్ని జైలుకు ఎందుకు పంపలేదు హరీష్ రావు.. దమ్ములేదా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యపై సమీక్ష చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## విభజనతో కొంత...జగన్‌తో మరింత

### తీవ్రంగా నష్టపోయిన ఎపి

### పొత్తులతో అన్ని సీట్లు గెలవాలి

### కార్యకర్తలతో భేటీలో పవన్ కళ్యాణ్



**అమరావతి,డిసెంబర్14 :** విభజన వల్ల, జగన్ అరాచక పాలన వల్ల ఎంతో నష్టం జరిగిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రకాశం జిల్లాలో గనులు తవ్వుకెళుతున్నారే తప్ప.. ప్రజలకు మంచి చేయడం లేదన్నారు. చిన్నప్పుడు ఫ్లోరోసిస్ కారణంగా తాము కనిగిరి నుంచి వెళ్లిపోయామని.. ఆ సమస్య ఇప్పటికీ ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరోసారి ఏపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మంగళగిరిలో కార్యకర్తలతో సమావేశమైన ఆయన.. తెలుగుదేశం పొత్తులో మనం ప్రకాశం జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర కూడా వైసీపి విముక్త ప్రాంతంగా మారాలన్నారు. రూ.150 కోట్లు ఖర్చు పెట్టే సత్తా ఉన్న ఎమ్మెల్యేలు ప్రకాశం జిల్లాలో ఉన్నారని.. కానీ ప్రజలు మాత్రం పొట్ట చేత పట్టుకుని వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్ర రాష్ట్రంలో యువతకు అన్యాయం జరుగుతోందని.. మహిళాభివృద్ధిని కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పవన్ కళ్యాణ్ చెప్పారు. టీడీపీ, జనసేన పొత్తును నమ్మి గెలిపించాలని కోరారు. ఉద్దానం తరహాలో ప్రకాశం జిల్లాలో ఫ్లోరెసిస్, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ పొత్తు దశాబ్ద కాలం ఉంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలంటే.. కనీసం దశాబ్ద కాలం పడుతుందన్నారు. సినిమా టిక్కెట్ల కోసం ఛీఫ్ సెక్రటరీలు, రెవిన్యూ యంత్రాగాన్ని వాడే విధానానికి స్వస్తి పలుకుతామన్నారు.

# స్పీకర్ గడ్డంకు గుత్తా అభినందనలు

**హైదరాబాద్,డిసెంబర్14 :** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శి నరసింహా చార్యులతో కలిసి స్పీకర్ కార్యాలయానికి వెళ్లిన ఆయన పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావుతో పాటు అన్ని పార్టీలకు చెందిన సభ్యులు స్పీకర్‌గా నియామకమైన గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసాద్‌తో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్పీకర్ ఎన్నికకు సహకరించిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు



## అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్

**హైదరాబాద్,డిసెంబర్14 :** ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బాధ్యతలు స్వీకరించాక అధికారులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఉదయం 9 గంటల సమయంలో తన ఛాంబర్‌లో శాస్త్రోక్తంగా తన సీట్లు కూర్చున్నారు. అనంతరం బాధ్యతలు తీసుకున్న ఫైల్‌పై సంతకాలు చేశారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారులతో సమావేశమయ్యారు. తొలి సమావేశంలోనే అధికారులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు శ్రీధర్‌బాబు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసేలా లీకులు ఇస్తే మాత్రం సహించేది లేదని చెప్పేశారు. ఈ మధ్యకాలంలో ఓ కంపెనీ తెలంగాణ నుంచి వెళ్లిపోతోందని ప్రధాన మీడియాలో వార్తలు వచ్చాయి. దీన్ని అవకాశంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం మొదలైపోయింది. దీంతో ప్రభుత్వం ఇలాంటి విషయంలో సీరియస్‌గా ఉండాలని చూస్తోంది. అందుకే ఇలాంటి లీకులు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు శ్రీధర్‌బాబు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసే పోస్టులు కానీ, తప్పుగా ప్రొజెక్టు చేసే వీలు అసలు ఇవ్వొద్దని అన్నారు. కావాలనే తప్పుడు ప్రచారం చేస్తే మాత్రం ఉపేక్షించవద్దని చెప్పారట. కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. హైదరాబాద్‌లో తన ఎ÷-లాంట్‌ను స్థాపించేందుకు ఆసక్తి చూపిన కార్నింగ్ సంస్థ చెన్నైకు తరలిపోతుందనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. దీంతో కాంగ్రెస్ వ్యతిరేకంగా పని చేసే వాళ్లంతా రెచ్చిపోయి పోస్టులు పెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వచ్చిన భారీ మార్పు అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పేల్చారు. దీనిపై ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు కానీ ఇప్పుడు బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌బాబు మాత్రం అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. జయేశ్ రంజన్, తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్‌వాడీలకు ప్రమోషన్

## ఆదేశాలు ఇచ్చిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,డిసెంబర్14 :** తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ధనసరి అనసూయ అలియాస్ సీతక్క బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ సచివాలయంలోని తన ఛాంబర్‌లో వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఆమె మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలి ఫైల్ మీద సం తకం పెట్టారు. ఈ మేరకు ఆమె అంగన్వా డీలకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఇప్పటి వరకు మినీ అంగన్వాడీలుగా ఉన్న కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రా లుగా మారుస్తూ రూపొం దించిన లుపై మంత్రి సీతక్క తొలి సంతకం చేశారు. ఆమె నిర్ణయంతో 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మారనున్నాయి. మరోవైపు అంగన్వాడీ టీచర్లకు కూడా మంత్రి సీతక్క తీపి కబురు అందించారు. అంగన్వాడీ టీచర్ల జీతాలు పెంచుతూ నిర్ణయిం చినల్ మీద కూడా సీతక్క సంతకం పెట్టారు. దీంతో ఇప్పటివరకు రూ.7,500 జీతం అందు కున్న అంగన్వాడీ టీచర్లు.. ఇప్పుడు రూ.13,500 జీతం అందుకోనున్నారు. మొదటి సంతకం తోనే మంత్రి సీతక్క తమ జీతాలు పెంచడంపై అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కెటిఆర్ వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబర్14 :** మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గురువారం మండిపడ్డారు. ప్రభుత్వం ఎలా నడస్తుందో చూస్తానని కెటిఆర్ అనడం సరైనది కాదు సూచించారు. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తమకు తెలుసన్నారు. 60 వేల కోట్లు ఉన్న అప్పులను 6 లక్షల కోట్లకు తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా పాలన అంటే అన్నారు. బంగారు తెలంగాణ పేరుతో అప్పులకుప్పగా చేసి నీతులు పలుకుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర సమాజాన్ని మద్యానికి బానిసలుగా చేశారని చెప్పారు. 8 వేల కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 40 వేల కోట్లకు తీసుకెళ్లారని వెల్లడించారు.

# భవిష్యత్ ఎన్నికల్లో మనదే విజయం

## ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదు

## మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి భరోసా



**నిజామాబాద్, డిసెంబర్14 :** పార్టీ అధికారంలోకి రాలేదని కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దని, అన్నివిధాలుగా అండగా ఉంటామని, కష్టపడినవారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పిస్తామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాం రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ తన హామీలను నిలుపుకోక పోతే ప్రజలే నిలదీస్తారని అన్నారు. ఇందుకు ఎంతో సమయం కూడా పట్టదని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం బీఆర్ఎస్కు కంచుకోట అని నిరూపించారని అన్నారు. అయితే జిల్లాలో మిగా స్థానాల్లో కూడా ఓటమిపై పార్టీ విశ్లేషిస్తుందని అన్నారు. కేసీఆర్ దార్శనికత, అభివృద్ధి ముందు కాంగ్రెస్ నిలవదని అన్నారు. అధికారంలోకి రాకపోవడం ఎవరూ నిరుత్సాహ పడవద్దని అన్నారు. ముందంతా మనకే అనుకూల మని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలే మనకు విజయబాట కానుందన్నారు. రానున్న అన్ని ఎన్నికల్లో భవిష్యత్ బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని నమ్మి ప్రభుత్వంలోకి తెచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని, పిలిచిన వెంటనే వస్తానని భరోసా ఇచ్చారు. మీకు అన్నివిదాలుగా అండగా ఉంటారని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకుల కృషి ఫలితంగానే తాను గెలిచానని, వారికి రుణపడి ఉంటానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై ఉద్యమిస్తానని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడమంటే ప్రజలు తామను తామే ఓడించుకున్నట్టు అని పేర్కొన్నారు. కాంగ్రెస్కు అధికారమిచ్చి అభివృద్ధిని నాశనం చేసుకున్నారని త్వరలోనే తేలనుందని అన్నారు.ఆరు నెలలు దాటితే కాంగ్రెస్ పరిపాలనా సత్తా ఎంటన్నది ప్రజలే గుర్తిస్తారని అన్నారు.

# మెట్రో మార్గంలో మార్పులు

## నేటి గవర్నర్ ప్రసంగానికి కేబినేట్ ఆమోదం



**హైదరాబాద్,డిసెంబర్14 :** రాయదుర్గం- ఎయిర్ పోర్ట్ మెట్రో ఉపయోగకరంగా ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. విమానాశ్రయానికి మరో మార్గంలో మెట్రోనను ప్లాన్ చేస్తామన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ సర్కార్ 12,14 గంటలకు మించి కరెంట్ ఇవ్వలేదని ఆరోపించారు. అన్ని అంశాలపై, అందరితో చర్చించి శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్నారు. బిఏసీలో సమావేశాల ఎజెండాపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అటు ఎంసిఆర్ హెచ్ఆర్డీలోని ఖాళీ స్థలాన్ని వినియోగించు కుంటామన్నారు. ప్రజాభవన్ లో కార్యాలయాన్ని ఉపయోగించు కుంటానని సిఎం తెలిపారు. కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించబోమని స్పష్టం చేశారు. కొత్తగా వాహనాలు కూడా కొనుగోలు చేయమన్నారు. శాసనసభ భవనాలను సమర్ధంగా వినియోగించుకుంటామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తన నివాసం కోసం ఎంసిఆర్ హెచ్ఆర్డీలోని ఖాళీ స్థలాన్ని వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్ లో కార్యాలయాన్ని యధావిధిగా ఉపయోగించు కుంటానని సిఎం తెలిపారు. శాసనసభ భవనాలను సమర్థంగా వినియోగించుకుంటామన్నారు. పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో కౌన్సిల్ సమావేశాలు, ఇప్పుడు ఉన్న అసెంబ్లీలో శాసనసభ జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతోందని అన్నారు. ఎంసీహెచ్ఆర్డీలో ఉన్న కాళీ స్థలంలో తన క్యాంపు ఆఫీస్ నిర్మాణం చేస్తామన్నారు. ప్రజా భవన్‌లో ఇంకో బిల్డింగ్ ఉందని.. అది ఇంకో మంత్రికి ఇస్తామన్నారు. రాయదుర్గం నుంచి ఎయిర్పోర్ట్‌కు మెట్రో ఉపయోగకరంగా ఉండదని.. మరోరూట్‌లో మెట్రో ప్లాన్ చేస్తామని సీఎం తెలిపారు. శ్వేతపత్రాలు సహా అన్ని అంశాలపై అందరితో చర్చించి సమయం వచ్చినప్పుడు విడుదల చేస్తామని తెలిపారు. శాసనసభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ భేటీ ముగిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి ఆమోదం లభించింది. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగంలో ఉండాల్సిన అంశాలపై కేబినెట్ భేటీలో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి ప్రసంగం కావడంతో ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనే దానిపై సుమారు గంటన్నరపాటు చర్చ జరిగింది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎలాంటి పరిస్థితిలో ఉంది.. రానున్న రోజుల్లో ఎలా ఉండబోతోందనే అంశాలతో గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని ప్రభుత్వం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. మిగతా నాలుగు గ్యారంటీల అమలుపై మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అనంతరం గవర్నర్ ప్రసంగాన్ని ఆమోదిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

# స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రవ ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

చరిత్ర సృష్టించారు. స్పీకర్ పదవికి ప్రసాద్ కుమార్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడం, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా మజ్లిస్, సీపీఐ ఎమ్మెల్యేలు మద్దతు తెలపడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అంతకుముందు పలువురు ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పద్మారావు, పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి ప్రమాణం చేశారు. సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్ ఎన్నికను ప్రొటెం స్పీకర్ అధికారికంగా ప్రకటించారు. స్పీకర్ ఎన్నిక అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. స్పీకర్ ఎన్నిక విషయంలో సానుకూలంగా వ్యవహరించిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే సంప్రదాయం భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షించారు. తనది, స్పీకర్ ది సొంత జిల్లా వికారాబాద్ అని అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రసాద్ సేవలందించారని కొనియాడారు. సభలో చర్చ జరిగి సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సమాజంలో ఎన్నో రుగ్మతలకు సంబంధించిన చర్చలు సాగాలని, వికారాబాద్ అందుకు గడ్డం ప్రసాద్ పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గొప్ప వ్యక్తి సభకు స్పీకర్ అయ్యారని ప్రశంసించారు. అలాగే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, బీర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పీకర్ ను ఉద్దేశించి ప్రసంగించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. పేద వాళ్ళ సమస్యలు తెలిసిన వ్యక్తి ప్రసాద్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని సమస్యలను పెద్ద ఎత్తున చర్చించేందుకు సభ్యులకు ఎక్కువ సమయం ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. శాసనసభలో చర్చలు అర్థవంతంగా నడుపుతారని విశ్వసిస్తున్నానన్నారు.శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంచెలంచెలుగా ఎదిగి ఈ రోజు స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. శాసనసభలో మంచి సంప్రదాయాన్ని ఏర్పాటు చేస్తారని స్పీకర్ పై పూర్తి నమ్మకం ఉందన్నారు. స్పీకర్‌కు మద్దతు తెలిపినందుకు విపక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. స్పీకర్ నిర్ణయాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. తన తండ్రి శ్రీపాద రావు కూడా ఇదే శాసనసభలో పని చేసి ఆ చైర్‌కు ఔన్నత్యాన్ని తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. స్పీకర్ ఎన్నికకు మద్దతు ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు అడగగానే సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశించారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. స్పీకర్ ఎన్నికకు ధన్యవాద తీర్మానంపై మాట్లాడుతూ... మధుసూదనాచారి,పోచారం శ్రీనివాస్ రెడ్డి లాగే సభా హక్కులను కాపాడాలని కోరుతున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలు సమస్యలు చర్చకు వచ్చేలా చూడాలన్నారు. తెలంగాణ ఉధ్యమ సమయంలో సిరిసిల్లకు రావాలని తాను గడ్డం ప్రసాద్‌ను ఆహ్వానించానని.. అప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఆయన రాలేనని అన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే తన ప్రోద్బలంతో వచ్చి అక్కడి చేనేత కార్మికుల సమస్యలకు తనవంతు పరిష్కారం చూపారని గుర్తు చేసుకున్నారు. ఎంపిటిసి నుంచి స్పీకర్‌గా ఎదిగిన గడ్డం జీవితం స్ఫూర్తిదాయకమని కెటిఆర్ ప్రశంసించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు గాయాలు కావడంతో సభకు రాలేకపోయారని కెటిఆర్ వెల్లడించారు. ఇకపోతే మంత్రులు సీతక్క,కొండా సురేఖలు కూడా అభినందిస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ శీతాకాల సమావేశాలను సుమారు 10 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో రేపు ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణ రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. శాసనసభ, మండలి ఒకేచోట ఉండేలా పార్లమెంట్ తరహా కలిపించేలా మార్పులు చేర్పులు చేయబోతోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి పూర్తిగా మార్చే యాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.బుధవారంఆప్రాంతాన్ని పరిశీలించిన సీఎం రేవంత్... పెండింగ్ పనులు పూర్తి చేయాలని సమస్యలు పరిష్కారించాలని అన్నారు.

# 14మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు

(మొదటిపేజీ తరువాయి)

సభలో హితవు పలికారు. కానీ.. ప్రతిపక్షాలు మాత్రం పార్లమెంట్ భద్రతా లోపంలో ఆందన ళనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ అంశంపై అమిత్ షా మాట్లాడాలని.. దీనికి బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తద్వారా సభలో గందరగోళం నెలకొనడంతో సభను స్పీకర్ రేపటికి వాయిదా వేశారు. అటు.. రాజ్యసభలోనూ తృణమూల్ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఓబ్రియన్ సైతం సస్పెండ్ అయ్యారు. లోక్‌సభలో చోటు చేసు కొన్న భద్రతా లోపంపై చర్చించాలని ఆయన పట్టుబడటంతో సస్పెండ్ చేశారు.అయితే.. ఓబ్రియన్‌ను రాజ్యసభ నుంచి సస్పెండ్ చేయడాన్ని ఎంపీ దోలాసేన్ తప్పుబట్టారు. పార్లమెంట్ భద్రతా లోపం అనేది దేశ భద్రతకు సంబంధించిన వ్యవహారమని.. ఈ అంశాన్ని లేవనెత్తడం ప్రతిపక్షంగా తమ కర్తవ్యమని తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తమకు ఈ అంశాన్ని లేవనెత్తడం హక్కుందని.. కాబట్టి తాము వెల్ వద్దకు వెళ్లి నినాదాలు చేశామని చెప్పారు. తమనిసస్పెండ్ చేసినా సిద్ధమేనని పేర్కొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన పలువురు మంత్రులు

(మొదటిపేజీ తరువాయి)

అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రిగా శ్రీధర్ బాబు ఉదయం తనకు కేటాయించిన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. శ్రీధర్‌బాబు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, గండ్ర సత్యనారాయణ శ్రీధర్ బాబును కలిశారు. అలాగే మంథని నియోజకవర్గంతో పాటు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్‌నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రీధర్‌బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుంటే పై ఐటి శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దని మీడియాకు లికులు ఇవ్వకూడదని ప్రభుత్వానికి వ్యతిరే కంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఐటి కంపెనీలు హైదరాబాద్ నుండి తరలి వెళ్ళిపోతున్నాయని తప్పుడు ప్రచారాలు చేయొద్దన్నారు. సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెట్టకూడదని ఐటి సెక్రటరీని అధికారులను శ్రీధర్ బాబు హెచ్చరించారు. మరోమంత్రి సీతక్కతన ఛాంబర్‌లో ప్రవేశించారు. ప్రత్యేకంగా తనకు కేటాయించిన కార్యాలయంలో ఆమె బాధ్య తలు స్వీకరించారు. సీనియర్ ఐఎఎస్ అధి కారి స్మితా సబర్వాల్ సహా పంచాయితి రాజ్ శాఖ అధికారులుఆమెకుఅభినందనలు తెలిపారు.



# పార్లమెంట్ ఘటనపై ఉపా కింద కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లు పోలీసులు వివరించారు.అరెస్టయిన వారిలోడీ మనోరంజన్, సాగర్, అమోల్ షిండే, నీలందేవి, విశాల్‌ను బుధవారం అదుపులోకి తీసుకోగా.. మరో నిందితుడు విశాల్‌ను గురుగ్రామ్‌లో అరెస్ట్ చేశారు. మరో నిందితుడు లలిత్ కోసం గాలిస్తున్నారు. లోక్‌సభలో దాడికి పాల్పడిన వ్యక్తులకు బీజేపీ మైసూరు ఎంపీ ప్రతాప్ సింహా కార్యాలయం నుంచి సందర్శకుల పాస్‌లు జారీ అయ్యాయి. దాడికి పక్కా ప్రణాళికతోనే సిద్ధమైనట్లు అధికారులు భావిస్తున్నారు. లోక్‌సభలో సందర్శకుల గ్యాలరీ నుంచి దూకిన డి.మనోరంజన్ మైసూరుకు చెందిన వాడని, తరచూ ఎంపీ ఆఫీసుకు వస్తుండేవాడని అధికార వర్గాలు తెలిపాయి. విజిటర్స్ పాస్ కోసం మనోరంజన్ మూడు నెలలుగా ఎంపీ ఆఫీసును సంప్రదిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అతనితో పాటు సభలో బెంచ్‌లపై నుంచి దూకుతూ స్పీకర్ చాంబర్ వైపు దూసుకెళ్లిన సాగర్ శర్మను మనోరంజన్ తన స్నేహితుడని చెప్పి, పాస్ తీసుకున్నట్లు గుర్తించారు. కొత్త పార్లమెంటును చూడాలని ఉందంటూ ఎంపీ కార్యాలయ అధికారులకు చెప్పి, వీరు పాస్‌లు తీసుకున్నారు. బుధవారం సింహా తరఫున మొత్తం మూడు పాస్‌లు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో మహిళకు పాస్ ఇచ్చినప్పటికీ.. ఆమె తన కుమార్తెతో కలిసి రావడం, చిన్నారి పేరు పాస్‌లో లేకపోవడంతో అనుమతించ లేదని ఎంపీ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు దాడి ఘటన నేపథ్యంలో పార్లమెంటు ప్రాంగణం.. బయట అధికారులు భద్రతను పెంచారు. సందర్శకుల అనుమతిని ఇప్పటికే సభాపతి రద్దు చేశారు. పార్లమెంట్ వైపు వెళ్లే ప్రతి వాహనాన్ని వ్యక్తులను భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. పార్లమెంట్ పాసులు ఉన్న వారికి మాత్రమే పరిసర ప్రాంతాల్లోకి వెళ్లే అవకాశం పోలీసులు ఇస్తున్నారు. పార్లమెంట్ భవనానికి దారి తీసే మార్గాలన్నింట్లో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. పార్లమెంటు భద్రత ఉల్లంఘన కేసులో ఏడో వ్యక్తి కోసం పోలీసుల గాలింపు ముమ్మరంగా కొనసాగుతోంది. పరారీలో ఉన్న లలిత్ ఝా కోసం వెతుకుతున్నారు. ఢిల్లీ స్పెషల్ సెల్‌కు చెందిన రెండు పోలీసు బృందాలు రాజస్థాన్ నీమ్రానా వద్ద లలిత్ ఝా ఆఖరి లొకేషన్‌గా గుర్తించారు. లలిత్ ఝా కోసం రెండు పోలిస్ బృందాలు రంగంలోకి దిగాయి. అట్టహాసంగా నిర్మించిన కొత్త పార్లమెంటు భవనం భద్రతను ప్రశ్నార్థకం చేసే సంచలన ఘటన బుధవారం చోటు చేసుకుంది. లోక్‌సభలో జీరో అవర్ నడుస్తుండగా మధ్యాహ్నం ఒంటి గంటకు ఇద్దరు యువకులు సందర్శకుల గ్యాలరీ నుంచి హఠాత్తుగా సభలోకి దూకారు. నినాదాలిస్తూ.. తమ వెంట తెచ్చుకున్న స్మోక్ క్యాన్లను తెరిచారు. వాటిలోంచి పసుపు పచ్చని పొగ వెలువడి సభ లోపల వ్యాపించింది. హఠాత్తుగా జరిగిన ఈ ఘటనతో ఎంపీలందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. తేరుకున్న కొందరు ఎంపీలు, భద్రతాసిబ్బంది ఆగంతకులను పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో పార్లమెంటు బయట ట్రాన్స్‌పోర్ట్ భవన్ వద్ద మరో ఇద్దరు వ్యక్తులు (వారిలో ఒకరు మహిళ) ఇటువంటి పనికే పాల్పడ్డారు. 'దేశంలో నిరంకుశత్వం నశించాలి', 'జైం భీం.. జై భారత్', 'భారత్ మాతా కీ జై' అని నినాదాలిస్తూ తమ వద్ద ఉన్న క్యాన్‌లను తెరిచి, పసుపు రంగు పొగను విడుదల చేశారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. లోక్‌సభలో కలకలం సృష్టించిన ఇద్దరిలో ఒక వ్యక్తి పేరు సాగర్ శర్మ అని, అతడు లఖ్‌నవూకు చెందినవాడని, మరో వ్యక్తి మనోరంజన్ కర్ణాటకలోని మైసూర్ నుంచి వచ్చాడని తేలింది. ఇక.. పార్లమెంటు ఆవరణలో గందరగోళం సృష్టించిన వారిలో ఒకరిని హరియాణాలోని హిస్సార్‌కు చెందిన 42 ఏళ్ల వయసున్న మహిళ నీలమ్ దేవిగా, మరొకరిని మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన 25 ఏళ్ల అమోల్ ధన్‌రాజ్ షిండేగా గుర్తించారు. పోలీసులు తీసుకెళ్తున్న సమయంలో నీలమ్ విలేకర్లతో మాట్లాడుతూ, 'నా పేరు నీలమ్. కేంద్ర ప్రభుత్వం మా మీద తీవ్ర అణచివేతకు పాల్పడుతోంది. మా హక్కుల కోసం గొంతెత్తినప్పుడు మమ్మల్ని కొట్టి జైళ్లలో పడేస్తున్నారు. మాకు ఏ సంస్థతోనూ సంబంధం లేదు. మేం విద్యార్థులం, నిరుద్యోగులం. మా తల్లిదండ్రులు కూలీలు. దేశంలో నిరంకుశత్వం నశించాలి' అని చెప్పారు. అమోల్ ధన్‌రాజ్ షిండే తల్లిదండ్రులు కూలి పని చేస్తారని, అతడు ఆర్మీ, పోలీసు ఉద్యోగాలకు ప్రయత్నించినట్లు సమాచారం. కాగా, ఈ నలుగురితోపాటు ట్రాన్స్‌పోర్ట్ భవన్ వద్ద నిందితుల చర్యలను రికార్డు చేస్తున్న లలిత్ ఝా అనే అయిదో వ్యక్తిని కూడా పోలీసులు ఆలస్యంగా అరెస్టు చేశారు. మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశారని, అతడి పేరు విక్రమ్ అని తెలిసింది. వీరందరినీ భగత్‌సింగ్ ఫ్యాన్ క్లబ్ సభ్యులుగా అధికారులు గుర్తించారు. సోషల్ మీడియా ద్వారా వీరు మిత్రులయ్యారని, గురుగావ్‌లో లలిత్ ఝా నివాసంలో వీరంతా బస చేశారని చెప్పారు.

# దొంగ ఓట్లను చేర్పించిన టిడిపి

## ఇతర రాష్ట్రాల్లోని వారి పేర్లు నమోదు

## ఎన్నికల సంఘానికి వైసిపి ఎంపిల ఫిర్యాదు

**న్యూఢిల్లీ,డిసెంబర్14 :** ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని వైసీపీ ఎంపీలు కలిశారు. ఎంపీ విజయసాయి రెడ్డి నేతృత్వంలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని వైసీపీ ఎంపీలు కలిశారు. ఏపీలో టీడీపీ దొంగ ఓటర్లను చేర్పించిందని ఎంపీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. టీడీపీ నేతలు ఏపీలో 40,76,580 దొంగ ఓట్లు ఓటర్ జాబితాలో చేర్పించారని ఫిర్యాదు చేశారు. ఒకే ఫోటోతో ఇంటి పేరు మార్చి పలు ప్రాంతాలలో ఓటరులుగా టీడీపీ సానుభూతిపరుల పేర్లు నమోదయ్యాయని ఎంపీలు ఆరోపించారు.హైదరాబాద్, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాలలో నివసిస్తున్న టీడీపీ సానుభూతిపరుల ఓట్లు ఏపీలో కూడా టీడీపీ నేతలు నమోదు చేయించినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేసి దొంగ ఓటర్లను తొలగిస్తున్న బూత్ లెవల్ అధికారులపై టీడీపీ నేతలు దాడులు చేస్తున్నారని ఎంపీలు మండిపడ్డారు. వైఎస్ఆర్సీపీ సానుభూతిపరుల ఓటర్లు తొలగించేందుకు ఫారం -7 దరఖాస్తులు బీఎల్వోలకు టీడీపీ నేతలు సమర్పిస్తున్నారని తెలిపారు. విచారణ సమయంలో నిజాలు వెలుగు చూస్తుండడంతో బీఎల్ఓలను టీడీపీ బ్లాక్ మెయిల్ చేస్తోందని వైసీపీ ఎంపీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. టీడీపీ ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘిస్తూ 'మై పార్టీ డాష్ బోర్డ్' యాప్ ద్వారా ప్రజల కుల, మత, వ్యక్తిగత వివరాలు సేకరిస్తోందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం అనే విషయాన్ని ఈసీ అధికారుల దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఈ డాటాను అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని సర్వర్‌లో భద్రపరుస్తున్నారని.. సేవా మిత్ర పేరుతో గతంలో ఇలాగే డేటా సేకరించారు. వారిపై కేసులు కూడా నమోదు చేశామని గుర్తు చేశారు. ఒక వ్యక్తి కులాన్ని తెలుసు కోవడం ద్వారా పోలరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని.. మోడల్ కోడ్ ఉల్లంఘించేలా అనేక అవకతవకలకు పాల్పడుతున్నారని విమర్శఇంచారు. ఓటర్ వెరిఫికేషన్ పేరుతో ప్రతి 30 ఇళ్లకు ఒక టీడీపీ కార్యకర్తను నియమిస్తున్నారని.. ఆ కార్యకర్త మానిఫెస్టో రూపొందించే కసరత్తు ఆ 30 కుటుంబాలకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించి లండన్ సర్వర్ లో భద్రపరుస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారిగా లేక ఎన్నికల కమిషన్ అధికారిగా ప్రజలను మభ్యపెడుతూ వివరాలు సేకరిస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఇలా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి తమ ఓటర్లు కాదు అనుకుంటే వారి ఓట్లు తొలగించేలా తప్పుడు దరఖాస్తులు చేస్తున్నారన్నారు. బాబు ష్యూరిటీ పేరుతో ఆ కుటుంబాలకు హామీ కార్డులు ఇస్తున్నారని.. అలాగే దొంగ ఓట్లు కూడా చేర్చుతున్నారు. ఒక పేరులో స్పెల్లింగ్ కాస్త మార్చి మరలా మరలా పేర్లు నమోదు చేస్తున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. అలాగే తెలంగాణలో నివసిస్తున్న వారి పేర్లను కూడా ఇక్కడ చేర్చుతున్నారు.

# విజటర్ పాసుంటే..ఏమైనా చేయవచ్చా!

ఏ కోణంలో చూసినా ఇది ముమ్మాటికీ భద్రతా వైఫల్యంగానే చూడాలి. భద్రతా సిబ్బంది నిర్లక్ష్యంగానే చూడాలి. పార్లమెంటుపై దాడి జరిగిన రోజే..అమరులకు నివాళి అర్పించిన రోజే..అలాంటి ఘటనలు జరక్కుండా గట్టిగా చర్యలు తీసుకున్నామని చెప్పకుంటున్న తరుణంలో..భారత పార్లమెంటులో బుధవారం భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్నది. విజిటర్ పాస్‌లపై వచ్చిన ఇద్దరు దుండగులు లోక్‌సభ గ్యాలరీ నుంచి సమావేశ ప్రధాన మందిరంలోకి దూకి బీభత్సం సృష్టించిన తీరు భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. చాలా సులువుగా, సునాయాసంగా మన పార్లమెంటులోకి వచ్చి ఏమైనా చేయవచ్చన్న సందేశాన్ని ఇచ్చినట్లుగా గుర్తించాలి. దేశంలో వివిధ వర్గాల టెర్రరిస్టులు చేస్తున్న దాడులకు భిన్నంగా ఇద్దరు ఆగంతకులు పార్లమెంటులో చేసిన అలజడి దేశమే కాదు..ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చేసింది. సరిగ్గా 22 ఏండ్ల కిందట ఉగ్రదాడి జరిగిన డిసెంబర్ 13వ తేదీనే ఈ ఘటన చోటుచేసుకోవడం..నిజంగా మన భద్రతా వైఫల్యం కాక మరోటి కాదు. ఇద్దరు లోపలా.. మరో ఇద్దరు వ్యక్తులు పార్లమెంట్ వెలుపల పొగ వదులుతూ ఆందోళన చేసిన ఘటనతో మనమంతా కళ్లు తెరవాలి. ఈ ఘటన నేపథ్యంలో కొత్త పార్లమెంట్‌లో భద్రతపై అనుమానాలు తలెత్తుతున్నాయనడంలో సందేహం లేదు. 22 ఏండ్ల క్రితం లష్కరే తోయిబా ఉగ్రవాదులు దాడి చేసిన డిసెంబర్ 13నే మళ్లీ పార్లమెంటుపై అసాధారణ ఘటన చోటుచేసుకొన్న తీరు..ఓ రకంగా ఉగ్రవాదులకు దారి చూపినట్లుగా ఉంది. నాడు ఉగ్రవాదులు పార్లమెంటు భవనం లోపలికి ప్రవేశించలేక పోయారు. కానీ, ఈసారి పక్కా ప్లాన్ ప్రకారం దుండగులు ఏకంగా లోక్‌సభ సమావేశ మందిరంలోకే చొరబడి భీతావహం సృష్టించ గలిగారు. ఇదంతా ఎందుకు జరిగింది..ఎలా రాగలిగారు అన్నది పక్కన పెడితే మన భద్రతా సిబ్బంది ఎంతగా నిద్ద పోతున్నారో..ఎంతగా నిర్లక్ష్యంగా ఉంటున్నారో గుర్తించే సందర్భం ఇది. ఈ ఘటనపై విచారణ జరపడం ఒక ఎత్తయితే..భద్రతా చర్యలపై సమీక్షించుకోవాల్సిన ఆగత్యం ఏర్పడింది. సందర్శకులుగా సభలోకి ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులు..గ్యాలరీ నుంచి దూకి .. గ్యాస్‌ను వదులుతూ హంగామా చేయడం సినిమాల్లో మాత్రమే సాధ్యం. కానీ నిజజీవితంలోనూ సాధ్యే అని నిరూపించారు. సభలో బెంచీలపై నుంచి దూకుతూ స్పీకర్ కుర్చీ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన తీరు ముమ్మాటికి భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమే. పాసులు పుచ్చుకుని వచ్చేవారి క్షణ్ణంగా తనిఖీలు చేయలేదనే చెప్పాలి. నాలుగంచెల భద్రతా వలయాన్ని దాటుకుని రాగలిగారంటే భద్రతా సిబ్బంది నిజంగానే నిద్ర పోతున్నారనే చెప్పాలి. తనిఖీల్లో వీరు పట్టుకుని వచ్చిన పొగబాంబులను గుర్తించక పోవడం..అలాంటి వస్తువులు వారివద్ద ఉన్నా పట్టించుకోక పోవడం క్షమించరాని నిర్లక్షంగా చూడాలి. ఇక్కడ రెండు విషయాల పై గట్టి విచారణ జరగాలి. ఇలాంటి వ్యక్తులను లోపలికి పంపేముందు ఎలాంటి తనిఖీలు జరిపారన్నది ముఖ్యం. ప్రధానంగా విజిటర్ పాస్‌లను తీసుకుని వచ్చే వారిని క్షుణ్ణంగా తనికీ చేస్తారు. అలాంటి తనిఖీలు చేశారా లేదా అన్నది గుర్తించాలి. విజిటర్లు ఎలాంటి వస్తువులను తీసుకుని రాకుండా చూస్తారు. అయినా వారివద్దకు అవి ఎలా వచ్చాయన్నది ముఖ్యం. ఇకపోతే విజిటర్లుగా వచ్చేవారు ప్రధానంగా పాస్ ఇచ్చే ఎంపికి తెలిసిన వారే అయివుంటారు. ఇలాంటి వారిని ఎలా అనుమతించారన్నది కూడా విచారించాలి. నిరంకుశత్వం నశించాలి, భారత్ మాతాకీ జై, జై భీమ్, జై భారత్ అంటూ నినాదాలు చేసిన వారు కనుక వీరి లక్ష్యం ఏంటన్నది విచారించాలి. ఈ భద్రతా వైఫల్యం ఘటన నేపథ్యంలో పార్లమెంటు రక్షణ వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉన్నదనేది తేలిపోయింది. పార్లమెంటు లోపలా, ఆవరణలోనూ బుధవారం జరిగిన ఘటనలు అత్యంత తీవ్రమైనవిగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు జరక్కుండా

ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది సమీక్షించాలి. ఆగంతుకలును క్షణాల్లోనే పట్టుకున్నా..ముందే వీరిని ఎందుకు నిలవరించలేదన్న అనుమానాలు ఉన్నాయి. సభలోపల ఇదంతా జరుగుతున్నప్పుడే పార్లమెంటు ఆవరణలో మరో ఇద్దరు ఇటువంటి చర్యలకే పాల్పడ్డారు. వారి చర్యల వల్ల సభ్యులతో సహా ఎవరికీ ఏ ప్రమాదమూ వాటిల్లనప్పటికీ భారీ భద్రతా వైఫల్యానికి ఈ ఘటన నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ ఘటనకు ముందే ..2 ఏళ్ళక్రితం సరిగ్గా ఇదేరోజున పార్లమెంటుపై జరిగిన దాడిలో అమరులైనవారికి ప్రధాని మోడీ, స్పీకర్, మంత్రులు నివాళి అర్పించారు. అంటే భద్రత కట్టుదిట్టంగానే ఉందని భావించాలి. ఆగంత కులు వచ్చిన సమయంలో ప్రధాని సభలో లేకున్నా, సోనియాగాంధీ, రాహుల్ సహా కొందరు ముఖ్యమైన సభ్యులు దాడి జరిగిన క్షణంలో సభలోనే ఉన్నారు. నిజంగానే వారు ఏ విషవాయువులనో వదివుంటే ప్రమాదం ఎంతగా ఉండేదో ఊహించు కుంటేనే కష్టంగా ఉంటుంది. పార్లమెంటుపై దాడిచేస్తామంటూ భారతదేశం ఉగ్రవాదిగా ప్రకటించిన ఖలిస్తానీ నేత గురుపత్వంత్‌సింగ్ పన్నూ అమెరికానుంచి ముందుగానే ఓ హెచ్చరిక చేశాడు. ఆగంతకులిద్దరి ప్రవేశానికి సొంత సంతకంతో పాసులు జారీ చేసింది కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీకావడం అధికారపక్షాన్ని మరింత ఆత్మరక్షణలో పడేసింది. తాజా ఘటనతో ..ఎంతో ఘనంగా నిర్మించిన కొత్తభవనంలోనూ ప్రజా ప్రతినిధులకు భద్రత కరువైందన్న విమర్శలకు జవాబు లేదు. ఎన్నిరకాల భద్రతా చర్యలు తీసుకున్నా ..లోపలికి వచ్చే వ్యక్తులను క్షుణ్ణంగా పరీక్షించి పంపకుంటే జరిగే అనర్థాలకు తాజా ఘటన ఉదాహరణగా చెప్పుకోవాలి. ఇది కేవలం వ్యక్తులను లోనికి అనుమతించే సిబ్బంది నిర్లక్ష్యంగానే చూడాలి. నిందితులు పొగగొట్టాలను గుర్తించక పోవడం నిర్లక్ష్యం కాక మరోటి కాదు. ఇలాంటి వారికి పాసులు జారీచేయడంలో కనబరిచిన నిర్లక్ష్యం క్షమార్హమైనది కాదు. వారెవరో కూడా గుర్తించకుండా ఓ అధికార పార్టీ ఎంపి పాసులు జారీచేయడం దారుణం.

# గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి

## డిసెంబర్ 15... కోదాటి నారాయణ రావు జయంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

కోదాటి నారాయణరావు (డిసెంబరు 15, 1914 - నవంబరు 11, 2002) గ్రంథాలయోద్యమం నేత, విశాలాంధ్ర ప్రచారకులు, జర్నలిస్టు, సామాజిక సేవకులు.ఆయన నల్గొండ జిల్లా రేపాల గ్రామంలో జన్మించారు. తండ్రి రంగారావు గారు రేపాల కరణం . రేపాలలోని శ్రీ లక్ష్మీనరసింహ మనోహర బాలభారతీ పుస్తక భాండాగారం బాల్యం నుండే అతన్ని ఆకర్షించింది. దాని కార్యకర్తగా గ్రంథాలయ మంచి చెడ్డలు చూసేవారు. ప్రాథమిక తర్వాత సూర్యాపేటలో మెట్రిక్ పూర్తిచేశారు. ఆర్థిక కారణాల వలన సాయం కళాశాలలో చేరి పట్టా పొందారు. బీఏస్సీ, ఎల్ఎల్‌బి అభ్యసించి హైదరాబాదులో స్థిరపడి, హైదరాబాదు సంస్థానంలో తెలంగాణ ప్రజలను జాగృతం చేశారు. విజయవాడ నుంచి వెలువడే ఆంధ్రవాణి పత్రికకు విలేకరిగా, కొంతకాలం గోల్కొండ పత్రికలో కూడా పనిచేశారు. మందుకుల నరసింగరావు సంపాదకత్వంలోని "రయ్యత్" పత్రికలో ఏజెంట్ గా పనిచేశారు.

తర్వాత ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ ఏజన్సీ తీసుకోవడంతో ప్రజా జీవనంతో సంబంధంలో ఏర్పడింది. అయన అస్పృశ్యతా నివారణోద్యమం, గ్రంథాలయోద్య మం, జాతీయోద్యమం లలో ప్రముఖ పాత్ర పోషించారు. ఖమ్మంలోని విజ్ఞాన నికేతన గ్రంథాలయం ఆయన కృషి వలన స్థాపించ బడింది. గ్రంథాలయోద్యమం ద్వారా విశాలాంధ్రకు నాంది పలికారు. విజ్ఞాన నికేతనానికి జరిగే వార్షికోత్సవాల ద్వాతా నిజాం, బ్రిటిష్ వారిలో ప్రముఖులను కోదాటి సమావేశ పరిచేవారు. 1940లో ధర్మవరంలో జరిగిన సభలో నిజాం ప్రభుత్వ రాజకీయ సంస్కరణలను వ్యతిరేకిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టారు. 1941ఆంధ్ర మహాసభలో విశాలాంధ్ర తీర్మానం ప్రవేశ పెట్టారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అజ్ఞాతంగా పనిచేశారు. 1948లో నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. 1948-49లో అఖిల భారత కాంగ్రెస్ కమిటి సభ్యులుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘానికి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థకు అధ్యక్షులుగా పనిచేశారు.1944లో ఇల్లెందులో 25వ ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. కోస్తా, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల నుండి అనేకమంది ప్రముఖులు విచ్చేశారు. విశాలాంధ్ర స్వరూపాన్ని ఆ సభ ప్రతిబింబించింది. గ్రంథాలయోద్యమం యావదాంధ్ర దేశానికి ప్రాతినిధ్యం వహించే ఉద్యమంగా మారింది.ఖమ్మంలో అస్పృశ్యతా నివారణ కోసం నిర్విరామంగా కృషిచేశారు. కోదాటి నాయకత్వంలో ఎందరో యువకులకు తిరుగుబాటు బీజాలు వేసి కనువిప్పు కలిగించారు. ఎం.ఎస్. రాజలింగం,



కొమరగిరి నారాయణరావు, యల్లాప్రగడ కృష్ణమూర్తి, మరెందరో హరిజన హాస్టలులో విద్యార్థులకు చదువుచెప్పి జ్ఞానజ్యోతి వెలిగించారు. హైదరాబాద్ నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించారు. పోలీసు చర్య అనంతరం ఆలంపురంలో జరిగిన ఉత్సవాలలో పరిషత్తు పేరును ఆంధ్ర సారస్వత పరిషత్తుగా మార్చారు.తెలంగాణా ఉద్యమంలో కోదాటి, కాళోజీ, కొమరగిరి నారాయణరావు గారలు ఎంతో సన్నిహితంగా ఉండేవారు. ముగ్గురిని నారాయణ త్రయం లేదా కకారత్రయం అనేవారు. కోదాటి నారాయణరావు పలువురు కవులు కళాకారులు రచయితలను ప్రోత్సహించేవారు.

ఆంధ్ర రాష్ట్ర, అఖిల భారత కాంగ్రెస్ సభ్యులుగా ఉన్నారు. కొంతకాలం రాష్ట్ర స్థాయి సహకార సంఘానికి అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ అధ్యక్షునిగా, గాంధీ స్మారక నిధి కార్యదర్శిగా, గాంధీ భవన్ మేనేజింగ్ ట్రస్టీగా, సర్వోత్తమ గ్రంథాలయానికి అధ్యక్షునిగా ఆయన వ్యవహరించారు. కృష్ణదేవ రాయాంధ్ర భాషానిలయం అధ్యక్షులుగా, భాగ్యనగర ఖాదీ సమితి కార్యదర్శిగా కూడా పనిచేశారు.

కాకతీయ విశ్వవిద్యాలయం కోదాటికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కోదాటి నారాయణరావు నవంబరు 11, 2002న మరణించారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# జంక్ ఫుడ్



అది ఒక ప్రాథమిక పాఠశాల. పాఠశాల పిల్లలతో ఎప్పుడూ కళకళలాడుతూ ఉండేది.ఆ పాఠశాల పక్కనే ఒక కిరాణా కొట్టు ఉండేది.లహరి ప్రతిరోజు వెళ్లేటప్పుడు కిరాణం దగ్గర ఉండేటువంటి కుర్ కురేలు, టోఫోలు కొనుక్కొని తినేది.ఎన్నడూ ఉదయము ఇంట్లో టిఫిన్ చేసేది కాదు లహరి. ప్రతిరోజు పాఠశాలకు వెళ్లేటప్పుడు డబ్బులు ఇవ్వమని మారం చేసేది లహరి. ఒక్కగానొక కూతురు కావడంతో తల్లి కూడా ఏమనకుండా లహరికి ప్రతిరోజు పదో ఇరవయో రూపాయలు ఇచ్చి పాఠశాలకు సాగనంపేది. సాయంత్రం పాఠశాల వదిలినప్పుడు మళ్లీ కిరాణం దగ్గరకు వెళ్లి కొనుక్కొని తినేది.తనతోపాటు మిగతా విద్యార్థులు కూడా విరామ సమయంలో,భోజన సమయంలో ఆ కొట్టు దగ్గర బారులు తీరి కొనుక్కొని తినేవారు. ఒకరోజు పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు.ఆ సమావేశానికి తల్లిదండ్రులు అందరూ హాజరయ్యారు."పిల్లలు ఇంటివద్ద భోజనం కూడా చేయట్లేదు.కిరాణంలోనే కొనుక్కొని తింటున్నారు. ఆ కిరాణా కొట్టును పాఠశాల దగ్గరలో లేకుండా చేయండి "అని ప్రదానోపాధ్యాయునికి ఫిర్యాదు చేశారు." అది పాఠశాల ఆవరణలో లేదు. పాఠశాల బయట ఉంది కాబట్టి వారిని మనము ఏమి అనలేము. మన పిల్లలకే మనము సర్ది చెప్పుకోవాలి" అని ప్రధానోపాధ్యాయులు గారు చెప్పారు. ఒకరోజు ప్రధానోపాధ్యాయులు గారు బాగా ఆలోచించి పిల్లల చేత చిరుతిండ్లను ఎలా మాన్పించాలో అర్థంకాలేదు.ఒకసారి జనవిజ్ఞాన వేదిక వారిని కలిశారు.పాఠశాలల పిల్లల స్థితిని వివరించారు."వారి చేత చిరుతిండ్ల ను ఎలా మాన్పించాలో మాకు తెలుసు.ఒకరోజు పాఠశాలకు వచ్చి వివరించి చెబుతాము" అని వారు హామీ ఇచ్చారు.
అన్నట్టుగానే ఒకరోజు జన విజ్ఞాన వేదిక వారు పాఠశాలకు వచ్చారు.పిల్లలంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు.వారు రకరకాల ప్రయోగాలు చేస్తుంటే ఆసక్తిగా తిలకించారు. వారు కిరాణం వద్ద తినే పదార్థాల లో అంత కల్తీ ఉంటుందని ,వాటిని తింటే రకరకాల జబ్బులు వస్తాయని ప్రయోగాల ద్వారా చేసి చూపించారు.పిల్లలు ఆ ప్రయోగాలు చూసి భయపడిపోయారు. పిల్లలచేత ప్రతిజ్ఞ కూడా చేయించారు. ప్రధానోపాధ్యాయులు కిరాణం అతనితో మాట్లాడి వాటికి బదులుగా సహజంగా దొరికే మొలకలు లాంటివి పెట్టుకోమని సూచించారు. ఆరోజు నుండి విద్యార్థులు చిరుతిండ్లు మానేశారు . పిల్లల్లో మార్పు తెచ్చి వారి ఆరోగ్యాన్ని కాపాడినందుకు వారంతా ప్రధానోపాధ్యాయులు సంజీవ రావు గారికి కృతజ్ఞతలు చెప్పారు.

**షేక్ సమీర్, 10 వ తరగతి**

# ఉమ్మడి జిల్లాలో స్థానిక పోరుపై ఆసక్తి



## అప్పడే పరోక్ష ప్రచారాల్లో నేతలు

**నిజామాబాద్,డిసెంబర్14 :** 2014 నుంచి 2023 వరకు గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల బలోపేతం అయ్యాయి. అధికార వికేంద్రీకరణలో భాగంగా జిల్లాలు, మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటుతో పాటు కొత్త మండల పరిషత్‌లు ఆవిర్భవించాయి. గతంలో ఉన్న మండల పరిషత్‌ల రూపురేఖలు మారాయి. గత ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని జడ్పీ చైర్మన్ పీఠాలు, మండలాల్లో ఎంపీపీ పదవులన్నీ బీఆర్ఎస్ ఖాతాలోకే వచ్చాయి. అరకొర స్థానాలతోనే కాంగ్రెస్, బీజేపీ సరిపెట్టుకున్నది. బీఆర్ఎస్‌లోని ద్వితీయ శ్రేణి నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశంగా ఉపయోగపడనున్నాయి. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం 29 పాత మండలాల్లో 530 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 27 మండలాల పరిధిలో 4932 మంది వార్డు సభ్యులున్నారు. అలాగే 299 మంది ఎంపీటీసీ స్థానాలు 27 మండలాలకు జడ్పీటీసీలున్నాయి. కామారెడ్డి జిల్లాలో 22 పాత మండలాల పరిధిలో(ప్రస్తుతం 25 మండలాలు) 4642 వార్డు మెంబర్లు, 236 ఎంపీటీసీలు, 22 మంది జడ్పీటీసీలు ఉన్నాయి. బాన్సువాడ, ఎల్లారెడ్డి, భీమ్‌గల్ మాదిరిగా కొన్ని మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలుగా మారడంతో వాటిని మండల పరిషత్ నుంచి తొలగించడం ద్వారా భౌగోళిక స్వరూపంలో మార్పులు చోటు చేసుకున్నాయి. కేసీఆర్ సంకల్పంతో గతంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలతో కూడా జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో మార్పులు, చేర్పులు జరగడం ద్వారా మెండుగా రాజకీయ అవకాశాలు సైతం కల్పించబడ్డాయి. ఉమ్మడి జిల్లా పరిషత్ పరిధిలో గతంలో 583 ఎంపీటీసీ స్థానాలుండగా కామారెడ్డి జిల్లాలో పాత ఎంపీటీసీ స్థానాలు 256, నిజామాబాద్ జిల్లాలో 327 ఎంపీటీసీ స్థానాలు కేటాయించారు. పునర్విభజనలో పలు విలీన గ్రామాలను తీసివేయడం ద్వారా అనేక చోట్ల ఎంపీటీసీ స్థానాలు కొన్ని రద్దు చేయబడ్డాయి. దీంతో ప్రస్తుతం కామారెడ్డిలో 236 ఎంపీటీసీ, నిజామాబాద్ లో 299 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాల పునర్విభజనను గత ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించడం ద్వారా కొత్త ఎంపీటీసీ స్థానాలను, జడ్పీటీసీ స్థానాల పరిధితో స్థానిక సంస్థలు బలోపేతమయ్యాయి.

# స్థానిక ఎన్నికలపై ప్రభుత్వానిదే తుది నిర్ణయం

- ఎన్నికల సంఘం సంసిద్ధంగా ఉన్నా అనుమానాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశిస్తేనే ముందడుగు



**హైదరాబాద్,డిసెంబర్14 :** పంచాయతీల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సంసిద్ధతను వ్యక్తం చేసినా.. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపితే స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగే అవకాశం ఉండదని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తేదీతో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం ముగియనున్నది పాలకవర్గాల పదవీ కాలం ముగియక ముందే ఎన్నికలు నిర్వహించాలని గతంలో హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో చేపట్టాలని ఎన్నికల సంఘనికి కోర్టు గతంలోనే ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తును ప్రారంభించింది. ఓటర్ల సంఖ్య ఆధారంగా ప్రీసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేసి వారి వివరాలను అందించాలని ఎన్నికల సంఘం పంచాయతీ అధికారులను ఆదేశించింది. ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలతో పంచాయతీ ఎన్నికలు

జరగనున్నాయని గ్రామాల్లో విస్తృతమైన ప్రచారం జరుగుతుంది. పోటీకి ఉత్సాహం చూపుతున్న నాయకులు ఎవరికి వారే తమ మద్దతుదారులతో సంప్రదింపులను మొదలు పెట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తి చూపుతారా లేదా అనేది వేచిచూడాలి. కొత్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున ప్రాదేశిక పోరు జోరందుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ఆశావహులు టికెట్లు దక్కించుకుకోవడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. రసవత్తరంగా జరిగే ఈ ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లుగా అభ్యర్థులు తలపడనున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి చెందినా..బిఆర్ఎస్‌లో చాలా మంది ప్రయత్నాలను ముమ్మరం చేసే అవకాశం ఉంది. అలాగే అధికారం దక్కించుకోవడంతో కాంగ్రెస్‌లోనూ పోటీ విపరతీంగా ఉండే అవకాశం ఉంది. ఇతర పార్టీల్లో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్న వారు ఉన్నప్పటికీ.. వారికి గెలుపు అవకాశాలు అంతగా కనిపించడం లేదు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడినా క్షేత్ర స్థాయిలో నేటికీ బీఆర్ఎస్ పార్టీకే బలం ఉన్నది. ఎక్కడికక్కడ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు వేల సంఖ్యలో ఉన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరుగుతాయి. దీంతో పార్టీలన్నీ స్థానిక పోరును చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశాలు లేకపోలేదు. అన్ని స్థానాల్లో సత్తా చాటే విధంగా గులాబీ పార్టీ వ్యూహాలు రచించబోతున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముందస్తు ఏర్పాట్లలో భాగంగా కసరత్తు మొదలయ్యింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల పునర్విభజన పక్రియ చేపట్టడంతో పాటు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించినట్లుగా తెలుస్తున్నది. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులకు లేఖలు రాయడంతో అంతటా హుషారు కనిపిస్తున్నది. జిల్లా పరిషత్, మండల పరిషత్, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం (జడ్పీటీసీ), మండల ప్రాదేశిక నియోజకవర్గం(ఎంపీటీసీ)ల రిజర్వేషన్లను గత ప్రభుత్వమే పారదర్శకంగా నిర్ణయించింది. లాటరీ పద్ధతిలో వీటిని ఖరారు చేయగా ఇప్పుడదే పద్ధతిని రాష్ట్ర ఎన్నికల సంఘం పాటించబోతున్నది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2019లోనే తొలిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. దీంతో మొదటి సారి నిర్వహించిన ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా గత ప్రభుత్వం ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేసింది. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు రాష్ట్ర స్థాయిలోనే రిజర్వేషన్లను ఖరారు చేయగా, ఎంపీటీసీల రిజర్వేషన్లు మాత్రం ఆర్డీవోల సమక్షంలో నిర్ణయించారు. శాసనసభ, గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరిగా కాకుండా ప్రాదేశిక పోరులో 600 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసింది. అందుకు తగ్గట్లుగానే జిల్లాల వారీగా ఓటర్ల వివరాలు, ఆ మేరకు ఏర్పాటయ్యే పోలింగ్ కేంద్రాల సంఖ్యపై అంచనాకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్నట్లుగా తెలిసింది. స్థానిక పోరుకు ముందే కొత్తగా అర్హత పొందిన యువతకు ఓటరు నమోదు కోసం మరోసారి అవకాశం దక్కబోతున్నది.

prajamantalau daily pages (15-12)_times of varha main (13-2).qxd 12/15/2023 12:14 AM Page 4



# రైతులకు నిరుపయోగం అయిన రైతు వేదికలను ప్రజా గ్రంథాలయాలుగా మార్చాలి

**పలు గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఉన్న సెంటర్లు**

**కాంగ్రెస్ నాయకులు ఎదులాపురం తిరుపతి**



**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (ప్రజామంటలు):** రైతులకు నిరుపయోగం అయిన రైతు వేదికలను రైతు వేదికలను ప్రజా గ్రంథాలయాలుగా మార్చాలని ప్రొఫెసర్ డా. ఎదులాపురం తిరుపతి అన్నారు. గురువారం ప్రొఫెసర్ కోదండరామ్ తో సమావేశం అయ్యారు. భేటీ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల మేలు కోసం వ్యవసాయ రంగంలో వచ్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకునేందుకు, రైతులకు వేదికలు ఉండాలని నాటి ప్రభుత్వం టిఆర్ఎస్ క్లస్టర్లుగా రైతు వేదికలను నిర్మించినది. కానీ రైతు వేదికలు నిరుపయోగంగా ఉండడంతో, పలు గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఉన్నాయని, ప్రభుత్వ నామమాత్రపు సమావేశాలకు మాత్రమే ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 2462 రూరల్, 139 అర్బన్ ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రములోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన రైతు వేదికలలో గ్రంథాలయాలు, జిమ్ సెంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# నేడే కొత్తకొండ వీరభద్ర స్వామి వాయిదా పడ్డ ఆలయ టెండర్లు



**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే టెండర్లలో వాయిదా పడ్డ టెండర్లను నేడు ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పి. కిషన్ రావు తెలిపారు. ఉదయం 10 గం.లకు కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకొను హక్కు రూ. 1,50,000 డిపాజిట్ చెల్లించాలని, పుట్నాలు, పేలాలు, అమ్ముకొను హక్కు రూ.10,000 డిపాజిట్, పార్కింగ్ నడుపుకొను హక్కు రూ. 30,000 డిపాజిట్లు చెల్లించి ఆసక్తి గలవారు టెండర్ కం బహిరంగ వేలములలో పాల్గొనగలరని తెలిపారు. అలాగే షాపింగ్ కాంప్లెక్స్ నందలి నంబర్ 2, 3 షాపుల టెండర్ కం బహిరంగ వేలములు 50,000 డిపాజిట్ చెల్లించి పాల్గొనగలరని వివరాలు వెల్లడించారు.

# అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం, అన్నప్రాసన

**గొల్లపల్లి డిసెంబర్ 14 (ప్రజా మంటలు):** గొల్లపల్లి మండలలో చిల్వకోడూరు అంగన్వాడీ కేంద్రం లో సూపర్వైజర్ ఆధ్వర్యం లో శ్రీమంతము, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. 6 నెలలు దాటిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం తల్లులకు అవగాహన కలిగించనైనది గర్భిణీ స్త్రీలు రోజు ఆహారంలో ఆ కూరలు కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకొనాలి. వాళ్ళకు తప్పకుండా రోజు మధ్యాహ్నం రెండు గంటలు విశ్రాంతి అవసరం. హాస్పిటల్ డెలివరీ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మమత, అంగన్వాడి టీచర్ నర్మద, ఆయా జమున, ఆశ వర్కర్ వకుల, గర్భవతులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోండి

**విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్‌కు పిర్యాదు**

**అవినీతి మత్తులో పంచాయతీ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు**

**నాలుగేండ్లుగా న్యాయం జరగడం లేదని ఆరోపణ**

**చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ ను కోరిన చుక్క గంగారెడ్డి**






**బుగ్గారం డిసెంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం, అధికారుల నిర్లక్ష్యం పై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ ఉన్నతాధికారి అయిన డైరెక్టర్ జనరల్ కు గురువారం చుక్క గంగారెడ్డి పిర్యాదు చేశారు. కోటికి పైగా నిధులు దుర్వినియోగమై, జి.పి. రికార్డులు కూడా మాయం చేసినప్పటికీ పంచాయతీ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు అవినీతికి పాల్పడి పట్టించు కోవడం లేదన్నారు. గత నాలుగు ఏండ్లుగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విజిలెన్స్ కు ఇచ్చిన పిర్యాదులో చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. మూడు సార్లు నామ మాత్రంగా విచారణ జరిపిన పంచాయతీ అధికారులు కేవలం రూ.4,58,924-00 మాత్రమే రికవరీ చేశారని తెలిపారు. అయినా సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయలేదని ఆయన ఆరోపించారు. అవినీతి మత్తులో ఉన్న సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులు వారి అత్యంత విలువైన అధికారాన్ని కూడా దుర్వినియోగం చేశారని పిర్యాదులో వాపోయారు. అనేక ఆర్టీఐ దరఖాస్తులకు పంచాయతీ అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉన్నతాధికారులు సైతం సమాచారం ఇవ్వడం లేదన్నారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఇచ్చిన 18 కేసుల తీర్పులను సైతం బేఖాతర్ చేశారని, గౌరవ జిల్లా కలెక్టర్ జారీ చేసిన అనేక ఆదేశాలను కూడా జిల్లా పంచాయతీ అధికారులు బేఖాతర్ చేస్తున్నారని ఆయన విజిలెన్స్ అధికారులకు ఇచ్చిన పిర్యాదులో ఆరోపించారు. తక్షణమే బుగ్గారం సర్పంచ్ మూల సుమలత ను, ఉప సర్పంచ్ ని, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను, పాలక వర్గాన్ని, బాధ్యులైన అధికారులను, అత్యంత విలువైన విధులను కూడా దుర్వినియోగం చేసిన ఉన్నతాధికారులను సైతం వెంటనే సస్పెండ్ చేస్తూ బాధ్యులైన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆయన విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ ను కోరారు. పనులు చేపట్టకుండానే దొంగ తీర్మానాలు, దొంగ ఎం.బి. రికార్డులు, దొంగ బిల్లులు, దొంగ రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని ఆయన పిర్యాదు లో పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు అనేక సార్లు మేము చేసిన పిర్యాదులపై చర్యలు శూన్యం అయ్యాయని ఆరోపించారు. మూడు సార్లు జరిపిన విచారణ పారదర్శకంగా, న్యాయంగా, చట్టబద్దంగా కొనసాగలేద న్నారు. జరిగిన నిధుల దుర్వినియోగం వాస్తవ ఆధారాలతో సహా అధికారుల విచారణలో లభించినా వాటిని కప్పి పుచ్చడం జరిగిందన్నారు. అధికారులు నిర్వహించిన క్షేత్ర స్థాయి విచారణలో సాక్షాత్తు గ్రామ ప్రజల ముందు బయట పడ్డ నిధుల దుర్వినియోగాన్ని కూడా విచారణ అధికారులు, ఉన్నతాధికారులు కలిసి కట్టుగా కుమ్మక్కై వాస్తవ దుర్వినియోగాన్ని కూడా కప్పి పుచ్చారని తెలిపారు. ఇట్టి నిధుల దుర్వినియోగంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై గౌరవ లోకాయుక్త (కోర్టు) కు కూడా పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆ కేసులో కూడా అధికారులు కావాలనే న్యాయ స్థానానికి తప్పుడు సమాచారం అందజేశారని ఆరోపించారు. తమరి ద్వారా పూర్తి స్థాయిలో తగు విచారణ చేపడితే మరింత భారీ మొత్తంలో నిధుల దుర్వినియోగం బయటపడే అవకాశం ఉందని విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు ఆయన సూచించారు. తక్షణమే పకడ్బందీగా సమగ్ర విచారణ వేగవంతంగా జరిపించి మా నాలుగేండ్ల న్యాయ పోరాటానికి, బుగ్గారం గ్రామ ప్రజలకు తగు న్యాయం చేస్తూ, మొత్తం దుర్వినియోగాన్ని వెలికి తీసి, తగు వడ్డీతో సహా దుర్వినియోగం అయిన సొమ్ము మొత్తాన్ని రికవరీ చేయించాలని కోరారు. బాధ్యులైన వారందరిని చట్టపరంగా, కఠినంగా శిక్షించాలని విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ ఉన్నతాధికారులను చుక్క గంగారెడ్డి కోరారు.

# సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్.ఐ. నవీన్ కుమార్



**మల్లాపూర్ డిసెంబర్ 14 (ప్రజామంటలు):** జడ్.పి.హెచ్.ఎస్ సాతరం పాఠశాలలో సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు మల్లాపూర్ ఎస్సై నవీన్ కుమార్ చే అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీహరి అధ్యక్షత న జరిగినది. ఈ సమావేశంలో ఎస్సైనవీన్ కుమార్ పాఠశాలలో జ్ఞాపకంగా మొక్కను నాటిన తర్వాత మాట్లాడుతూ.... పాఠశాల స్థాయిలో విద్యార్థులు సైబర్ క్రైమ్ పై అవగాహన పెంపొందించుకొని తల్లిదండ్రులను బంధువులను ఇరుగుపొరుగు వారికి సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగించాలని అంటూ విద్యార్థులు ఎలాంటి అపరిచిత లింకులను ఓపెన్ చేయరాదని, ఎలాంటి అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లను ఆమోదించవద్దని, ఉచిత బహుమతులు అంటూ వచ్చే లింకులను అత్యాశతో ఓపెన్ చేసి ఓటీపీ లను పంపడం లాంటివి చేయరాదని అన్నారు. అలాగే తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా క్రమశిక్షణగా ఉంటూ బాగా చదువుకొని జీవితంలో మంచి స్థానాలలో స్థిరపడాలని అందుకు అనుగుణంగా ఇప్పటినుండే పాఠ్యాంశాలను అర్థవంతంగా చదివి అవగాహన చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాతారం ఎంపీటీసీ శ్రీనివాస్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ లత, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శేషగిరి, శ్రీను, చంద్రప్రకాశ్, అజీమ్, నరేష్, హరికృష్ణ, మల్లేశం, పిఈటి రాజేష్, గోవర్ధన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థినిలకు నోట్ బుక్స్ పంపిణీ






**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (ప్రజామంటలు) :** మండలములోని కస్తూర్బా గాంధి బాలికల పాఠశాలలో విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ 320 ఎఫ్ రీజియన్ చైర్ పర్సన్ గజ్జెల పద్మజ మాట్లాడుతూ విద్యార్థినులు అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలన్నారు. 10 వ, తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన వారికి క్లబ్ తరుపున సహాయ సహకారాలు అందజేస్తమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందచేసినందుకు స్పెషల్ ఆఫీసర్ పిట్టల జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఛైర్మన్ కిరణ్ కుమార్, ప్రెసిడెంట్ ఉప్పుల ప్రవీణ్, చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గుడికందుల కిషోర్, ప్రధాన కార్యదర్శి మోర కుమార్, ఉడుత శ్రీనాథ్, కే. రమేష్, చెప్యాల గోపాల్ రెడ్డి, ఊసకోయిల ప్రకాష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంట్రోలర్ ప్రభంజన్ చొరవ

**గతంలో పలు దిన పత్రికలలో వచ్చిన వార్తలు**

**ముల్కనూర్ బస్టాండులో అందుబాటులోకి మరుగుదొడ్లు**

**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (ప్రజామంటలు):** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ బస్టాండ్ వసతులపై గతంలో పలు పత్రికలలో పేరుకే బస్టాండ్ కానీ, అక్కడ కనీస వసతులు లేక వందలాది మంది విద్యార్థులు, మహిళలు ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చిన వారికి సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు చాలా అవస్థలు పడ్డారు. బస్టాండ్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహణ లేకపోవడంతో దుర్భరంగా మారిపోయాయి. బస్టాండ్ చుట్టుపక్కల గోడల పక్కన దుర్గంధ పూరితమైన వాసన, పలువురు చెత్త, చెదారం అక్కడ పడవేయడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. జిల్లాల మార్పుతో ముల్కనూర్ బస్టాండ్ పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. జిల్లానేమో హనుమకొండ, నియోజకవర్గమేమో హుస్నాబాద్, బస్టాండ్ ఏమో హుజురాబాద్ డిపో కంట్రోల్లో ఉంది. ఏది ఏమైనా ఎట్టకేలకు ఇటీవల కంట్రోలర్ గా వచ్చిన ప్రభంజన్ చొరవ తీసుకొని బస్టాండ్ లోని మరుగుదొడ్లు, మూత్రశాలలు అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు, విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# భూపాలపల్లి ఏఎస్పీగా నరేష్ కుమార్



**భూపాలపల్లి ప్రతినిధి డిసెంబర్ 14 (ప్రజామంటలు):** భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా నరేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. పోలిసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సై గా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్ లో విధులు నిర్వహించారు. అనంతరం రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో పనిచేసి 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సిఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐగా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీగా పదోన్నతి పొందారు. డిఎస్పీ గా మహబూబాబాద్, మామునూర్ ఏసిపిగా విధులు నిర్వర్తిస్తూ, 2023 లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది , సిఐడి వరంగల్ అదనపు ఎస్పీగా పనిచేస్తూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై రావడం జరిగింది. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ కు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీల అభివృద్ధికి కృషి చేస్తా

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం**



**కరీంనగర్ డిసెంబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కరీంనగర్ లో కలిసి శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు. ఈ సందర్భంగా బిసి ల సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేస్తానని మంత్రి చెప్పారు. మరియు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, బీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలి. ఇటు రాష్ట్రంలో అటు దేశంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు డిమాండ్లను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, పార్లమెంట్ లు బీసీ బిల్లు ప్రవేశపెట్టి, బీసీలకు 50% శాతం రిజర్వేషన్ కల్పించాలి. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్రంలో ఓబిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలి. జనగణనలో బీసీల కుల గణన చేయాలి. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. అద్దె భవనాలలో నడుస్తున్న బీసీ వసతి గృహాలకు పక్కా భవనాలను కట్టించాలి. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50% ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్ జిల్లా బి.సి. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండారి వెంకటేశ్వర్లు మరియు బి.సి నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేసిన

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి**




**జగిత్యాల డిసెంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని స్థానిక కమలా నిలయంలో భారతీయ జనతా పార్టీ సారంగపూర్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం. భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజం,మండల కోశాధికారి బొమ్మకంటి ప్రమోదు, మండల యువ మోర్చా అధ్యక్షులు దిటి వెంకటేష్, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు జమున మరియు మండల పదాధికారులు,వివిధ మోర్చాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

prajamantalau daily pages (15-12)_times of varha main (13-2).qxd 12/15/2023 12:14 AM Page 5



## టిఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు

# ఒక్కటైనా 100 రోజులలో పూర్తి చేశారా?

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీల అమలు**

**మిగతా హామీలు 100 రోజులలో పూర్తి**

**ప్రభుత్వ ఏర్పడి పది రోజులు కాలేదు హరీష్ రావు**

**రైతుబంధు గురించి మాట్లాడడం విడ్డూరం**

**మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప**



**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను తప్పకుండా నెరవేస్తామని, మిగతా హామీలు కూడా నిర్ణీత సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వరూప ముల్కనూర్ లో గురువారం పాత్రికేయుల సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రకటించిన దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి పది సంవత్సరాల పాలనలో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పది రోజులు కూడా కాకుండానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, బిఆర్ఎస్ పార్టీ అవినీతిపై శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. రాబోయే వంద రోజుల్లో మిగిలిన 4 గ్యారంటీ పథకాలు తప్పకుండా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం అప్పుల కుప్పగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ, ఇద్దరికి మంత్రి పదవులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 88 వేల కోట్ల విద్యుత్ బకాయిల పై సమాధానం చెప్పాలన్నారు. జనవరి మాసంలో జరిగే కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాల కమిటీలో తనకు సముచిత స్థానం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంగర గ్రామ శాఖ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కులకంఠ అమల, గట్ల నర్సింగాపూర్ గ్రామశాఖ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వంపల్లి స్వర్ణలత, విశ్వనాథ కాలనీ మహిళ అధ్యక్షురాలు తిరుమల, గీకురు సరోజన, బొడ్డు లక్ష్మి, బత్తిని యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 16 వ తేదీన హైదరాబాద్‌లో ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సత్కారం

**కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుగులోతు వీరన్న నాయక్**



**హుస్నాబాద్ డిసెంబర్ 14 (ప్రజామంటలు):** ఈ నెల 16 వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో గిరిజన మంత్రి సితక్కతో పాటు 12 మంది గిరిజన ఎమ్మెల్యేలకు గిరిజన ఉద్యోగ, ప్రజా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుగులోతు వీరన్న నాయక్ పత్రిక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతిలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విశిష్ట అతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గిరిజన మంత్రి సీతక్క, గిరిజన ఎమ్మెల్యేలు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఆత్మీయ సత్కార కార్యక్రమంలో భాగంగా గిరిజన తెగలతో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్రంలో 33 తెగలుగా ఉన్న గిరిజనులు, గిరిజన ఉద్యోగ, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయిన టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు



**కోరుట్ల డిసెంబర్ 14 (ప్రజామంటలు):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అణుపురం గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కోరుట్లలోని టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కాలేజ్ విద్యార్థులు వినయ్, హర్షవర్ధన్, మని, ముగ్గురు విద్యార్థులు రాష్ట స్థాయి కబడ్డీ పోటీలకు ముగ్గురు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వానికి ఉపయోగ పడుతాయని పేర్కొన్నారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత, ఉపాధ్యాయులు అంకం సురేష్, పీఈటీలు అజయ్, ప్రణయ్ లు అభినందించారు. వీరిని ప్రిన్సిపాల్ బాబు వైస్ ప్రిన్సిపల్ ప్రేమలత, పిఈట్టి అజయ్, ప్రణయ్ అభినందించారు.


## కాంగ్రెస్‌కు బంగారు పళ్లెంలో ఆర్థిక వనరులు అప్పగించాం

**ప్లానింగ్ బోర్డ్ మాజీ వైస్ చైర్మన్ వినోద్**



**హైదరాబాద్ డిసెంబర్ 14 (ప్రజామంటలు):** ఆర్థిక వనరులలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో నిలిచిందని, ఆర్‌బిఐ నివేదికను చూడమని కాంగ్రెస్ నాయకులకు ప్లానింగ్ బోర్డ్ మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. పదేళ్ల కాలంలో ఎంతో శ్రమించి సీఎం కేసిఆర్ సాధించిన రాష్ట్ర ఆర్థిక వనరులను కాంగ్రెస్ ప్రభుత్వం జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని అన్నారు. రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పాలను అందించాలని కోరుకుంటున్నామని, కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల ఆర్థిక వనరుల కన్నా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. అభివృద్ధి సాధించాయి అని చెప్పుకునే గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, పంజాబ్, తమిళనాడు, కేరళ వంటి అనేక రాష్ట్రాల కన్నా తెలంగాణ ఆర్థిక వనరుల సాధనలో దేశంలోనే రెండవ స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో హర్యాన రాష్ట్రం ఉండగా తెలంగాణ రాష్ట్రం రెండో స్థానంలో నిలిచిందని, తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రం అని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇతర మంత్రులు కాంగ్రెస్ నాయకులు పదేపదే చెప్పడాన్ని తప్పు పడుతున్నానని వినోద్ అన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన తెలంగాణ ప్రాంత తపస్ సంఘ ఉపాధ్యాయులు



**జగిత్యాల డిసెంబర్ 14 (ప్రజామంటలు):** పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తాననీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ తనిఖీ



**వెల్గటూర్ డిసెంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం డిఎస్పీ ఎన్. వెంకటస్వామి తనిఖీ చేశారు. సంవత్సర కాలానికి ఒకసారి చేసే తనిఖీల్లో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని క్రైమ్ రికార్డులు, కేసు ఫైళ్లను డిఎస్పీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పని తీరుకు సంతృప్తి వ్యకం చేసి ధర్మపురి సిఐ రమణ మూర్తి, వెల్గటూర్ ఎస్.ఐ. శ్వేత మరియు సిబ్బందిని డిఎస్పీ వెంకటస్వామి అభినందించినట్లు పోలీసులు తెలిపారు.

## శనగ పచ్చి పురుగును సందర్శించిన ఏ.ఈ.ఓ. వైష్ణవి



**కథలాపూర్ డిసెంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలకేంద్రంలో గల పలు గ్రామాలలో ఏ.ఈ.ఓ. వైష్ణవి రైతుల పంటల దగ్గరికి పోయి శనగ పచ్చ పురుగు లేత బిగువులపై పూ మొగ్గలపై లేత పిందెలపై విడివిడిగా పసుపు రంగు గుడ్లు పెడుతుంది గుడ్ల నుండి వచ్చిన పురుగులను మోత్కున్ని గోకి తింటూ తరువాత దశ మొగ్గల్ని తొలించి కాయలోనికి తలను చూపించి మిగిలిన శరీరాన్ని బయట నుండి లోపల గింజను తిని డోలు చేస్తాయి. పురుగు తిని కాయకు గుండ్రని రంధ్రాలు కాంబడుతాయి. శనగపచ్చ పురుగు తొలగించడానికి ఎసిఫేట్ 1.5 లీటర్లు క్వినాల్ పాస్ 2.0 మిల్లి లీటర్ల నీరును కలిపి స్ప్రే చేయాలి. ఏఈఓ సలహాలను రైతులు వినియోగించుకుంటూ పాటించాలని కోరారు.

## కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా సేవలు అందించిన "నర్సులను" పర్మినెంట్ చేయాలి

**ప్రజాదర్బార్ లో ఓ మాతృమూర్తి ఫిర్యాదు**

**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (ప్రజామంటలు):** కరోనా సమయంలో ప్రాణాలను లెక్క చేయకుండా నర్సింగ్ విద్యార్థులు 1640 మంది కుటుంబానికి దూరంగా ఉండి ప్రజల సేవ కోసం పని చేసిన అప్పటి ప్రభుత్వం ఉద్యోగం నుండి వేరుచేసి తమకు తీవ్ర అన్యాయం చేసిందని ఓ తల్లి వాపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 1640 మందికి న్యాయం చేయాలని కోరుతూ... ఓ మాతృమూర్తి ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్తే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల ప్రసన్న తన కూతురు పల్లవితో పాటు కరోనా మొదటి, రెండవ దశల్లో రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ చదివిన మహిళలు, విద్యార్థులు ప్రవేట్ నర్సింగ్ హోమ్ లల్లో 50 వేలకు పైగా జీతాలు ఇస్తున్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తదని ఆశ కొద్ది కుటుంబ సభ్యులను ఒప్పించి కరోనా సమయంలో సేవలందించారు. కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో చుట్టుపక్క వాళ్లు వెలివేసిన కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కర్తవ్యంగా భావించి సేవ చేయడం జరిగిందని అన్నారు. కానీ కరోనా పూర్తయిన తర్వాత వారిని నిర్ల్యాక్షణంగా తీసివేయడం వల్ల వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఆమె తెలిపారు. కాబట్టి ప్రజా ప్రభుత్వమనే చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆ 1640 మందికి వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో శాశ్వత ఉద్యోగులుగా నోటిఫికేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లుగా ఆ మాతృమూర్తి తన ఆవేదన వ్యక్తం చేశారు.

## జనవరి 22న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన

**వంగర అంబేద్కర్ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్**



**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (ప్రజామంటలు):** వంగర గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముసుగు వేసి ఉండడంతో నూతన విగ్రహ విష్కరణ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 22 న, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని గజ్జల సురేష్ అన్నారు. విగ్రహావిష్కరణ కోసం కుల మతాలకతీతంగా కలిసి రావడం చాలా సంతోషకరమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగొనీ ప్రభాకర్, గిన్నారపు సురేష్, మెరుగు శ్రీకాంత్, మాట్ల సతీష్, గజ్జెల వీరాస్వామి, కనకం హరీష్, రవి, రొడ్డ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో మర్రి చెన్నారెడ్డి పేరును ప్రస్తావించిన సీఎం

**స్పీకర్ ఎన్నిక సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి**




**సనత్ నగర్ డిసెంబర్ 14 (ప్రజామంటలు):** మా ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన దివంగత నేత మర్రి చెన్నారెడ్డి వికారాబాద్ నివాసి అని, అక్కడి నుంచి వచ్చిన చెన్నారెడ్డి దేశ రాజకీయాల్లోనే అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన సందర్బంగా అసెంబ్లీలో ప్రసంగిస్తూ... సీఎం రేవంత్ వికారాబాద్ నుంచి మర్రి చెన్నారెడ్డి తర్వాత వచ్చిన మరో నాయకులు గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్ గా ఎన్నికవడం సంతోషదాయకమన్నారు. ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నికకు సహకరించిన మిత్రపక్షాలు, ప్రతి పక్షాలకు సీఎం ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా, దివంగత మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి మనవడు మర్రి ఆదిత్యా రెడ్డి ప్రస్తుతం టీపీసీసీ సభ్యులుగా, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ గా వ్యవహరిస్తున్నారు. సనత్ నగర్ నియోజకవర్గంలో మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్ (ఎం.సీ.ఆర్.ఎఫ్) చైర్మన్ హోదాలో చాలా కాలంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## ఓటరు జాబితాను పకడ్బందీగా తప్పులు లేకుండా సిద్ధం చేయాలి

**అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**

**జగిత్యాల డిసెంబర్ 14 (ప్రజామంటలు):** ఆరోగ్యవంతమైన, తప్పులు లేని ఓటరు జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున జిల్లా, మండల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్ లతో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు పై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేయాలని, ముఖ్యంగా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పేర్లు వారి జన్మ తేది నాటికి ఆయా క్వార్టర్ కట్ ఆఫ్ తేది నాటికి 18 ఏళ్లు నిండిన యువత పేరును నమోదు చేయాలని తెలిపారు. జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తి పేరును ఫారం 6 లో ఫిజికల్ గా గానీ లేదా యాప్ ద్వారా గాని నమోదు చేయాలని తెలిపారు. మార్పులు, చేర్పులు, సవరణలకు, పిడబ్ల్యుడి ఓటర్లకు ఫారం-7 లో నమోదు చేసి సమర్పించాలని తెలిపారు. స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ%ా%. కళాశాలల్లో చదువుతున్న యువత పుట్టిన తేదీలను పరిశీలించి ఓటరుగా నమోదు చేయాలని, అందుకు క్రిటికల్ అనాలిసిస్ చేయాలని తెలిపారు. కళాశాలల్లో అంబాజీదర్లను పరిశీలించి అప్ డేట్ చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు పంచాయతీ, మునిసిపల్ సిబ్బంది నిర్వహించాలని కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, తప్పిపోయిన ఓటర్ల పేర్లను మరల నమోదు చేయించాలని, భార్య భర్తల పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా, మండల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లకు ఆహ్వానం

**జగిత్యాల డిసెంబర్ 14 (ప్రజామంటలు):** ఈ విద్యా సంవత్సరాణికి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థిని విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ (ఉపకార వేతనములు) లకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 31 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఎస్సీ విద్యార్థిని విద్యార్థుల ధరఖాస్తులు కళాశాల స్థాయిలో పెండింగ్ లో వున్నా 2020-21, 2021-22, 2022-23, విద్యార్థుల ఆధార్ ఆతెంటికేషన్ పూర్తి చేసి హార్డ్ కాపీ లను జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయములో సమర్పించాలి.

prajamantalau daily pages (15-12)_times of varha main (13-2).qxd 12/15/2023 12:14 AM Page 6



# అడవిశేషు ఫస్ట్ లుక్ విడుదల

రీసెంట్‌గా శేష్ ఈఎక్స్ శృతి అంటూ అడివి శేష్ కలిసి నటిస్తున్నట్లుగా ఓ అప్‌డేట్ వైరల్ అయిన విషయం తెలిసిందే. వారిద్దరూ కలిసి నటిస్తోన్న ఈ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా నుంచి మేకర్స్ గురువారం సెన్సేషనల్ ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఈ సినిమా టైటిల్ అడివి శేష్ గ్రిప్పింగ్ క్యారెక్టర్ రివీల్ పోస్టర్‌తో డిసెంబర్ 18న విడుదల కానుంది. తాజాగా మేకర్స్ విడుదల చేసిన అడివి శేష్ ఇంటెన్స్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫస్ట్ ఇమేజ్‌లో తీక్షణమైన చూపులతో, ముఖాన్ని బ్లాక్ స్కార్ఫ్‌తో కప్పుకొని కనిపించారు అడివి శేష్. అతని కుడి చెవిలో బంగారు చెవిపోగులు, అతని నుదిటిని కప్పి ఉన్న లాంగ్ లాక్స్ లుక్‌కు స్టైల్, స్వాగ్‌ని జోడించాయి. ఆసక్తికరంగా, ఈ చిత్రంలో హీరోయిన్ శృతి హాసన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అడివి శేష్ ఫస్ట్ లుక్ చిత్రాన్ని పోస్ట్ చేసి తనని పరిచయం చేస్తున్నాము - అతని రాక ఆమె జీవితంలో తుఫానును తెస్తుందా? టైటిల్, ఫస్ట్ లుక్ డిసెంబర్ 18న అని రాశారు. 'సినిమాలోని ప్రతి ఫ్రేమ్, డైలాగ్, సన్నివేశాన్ని హిందీతో పాటు తెలుగులో విడివిడిగా చిత్రీకరిస్తున్నాం. ప్రతి భాష సాంస్కృతిక ప్రత్యేకత బట్టి దీనిని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నాం' అని మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న ఈ మెగా ప్రాజెక్ట్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, అమెరికాలో పుట్టి పెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్ 'మేజర్'.. బ్లాక్ బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు చేస్తున్న మెగా ప్రాజెక్ట్ అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు గతంలో డీవోపీగా పనిచేసిన షానీల్‌కు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు అధికారికంగా ఎంపికైన 'లైలా' అనే ప్రశంసలు పొందిన షార్ట్ ఫిల్మ్‌కు ఆయన దర్శకత్వం వహించారు. సునీల్ నారంగ్ సహ-నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే మేకర్స్ వెల్లడికానున్నాయి.



## యానిమల్ సినిమాతో స్టార్ బన్‌గయా !




ఇప్పుడు సెలబ్రిటీ పేర్లలో ఎక్కువగా ఎవరని అంటే త్రిప్తి డిమ్రి అని అంటున్నారు. ఈమె పేరు కొన్ని రోజులవరకు అంతగా ఎవరికీ తెలియదు, కానీ యానిమల్' సినిమా విడుదలయ్యాక రాత్రికి రాత్రే స్టార్ అయ్యారు. ఇంతకీ ఈమె ఆ సినిమాలో కథానాయికగా నటించలేదు, రెండో సగంలో మాత్రమే చిన్న పాత్రలో కనపడుతుంది. మరి ఈమెకి ఎందుకు క్రేజ్ అంటే, ఆమె చేసిన సన్నివేశం అటువంటిది మరి. త్రిప్తి డిమ్రి 'యానిమల్' లో కథానాయకుడు రణబీర్ కపూర్ తో ఒక నగ్న సన్నివేశంలో నటించి సంచలనం సృష్టించింది. అంతకు ముందు ఆమె కొన్ని హిందీ సినిమాలు, అలాగే వెబ్ సిరీస్ చేసినా ఆమెకి ఇంతగా పేరు రాలేదు, కానీ ఈ 'యానిమల్' సినిమాలో చేసిన ఆ ఒక్క సన్నివేశానికి ఆమెకి విశేష గుర్తింపు వచ్చేసింది. దీంతో ఇప్పుడు అంతా ఆమె ఎవరు అంటూ వెతుకులాట ప్రారంభించారు. 'యానిమల్' సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న వేసింది, ఆమెని అందరూ 'నేషనల్ క్రష్' అంటారు. అయితే ఈ సినిమా విడుదలయ్యాక, రష్మిక తో పాటు ఈ త్రిప్తి డిమ్రిని కూడా అందరూ 'నేషనల్ క్రష్' అని అంటున్నారు. నేషనల్ క్రష్ చెల్లెలు అని, ఇలా ఏవేవో పేర్లు పెట్టి ఈమె ఎక్కడ ఏమి మాట్లాడినా అది ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. త్రిప్తి డిమ్రికి ఈ సినిమా విడుదలయ్యాక వేలల్లో ఫాలోవర్స్ పెరిగారని తెలుస్తోంది. ఆమెకి ఇంతకు ముందు సాంఘీక మాధ్యమంలో తక్కువగా ఫాలోవర్స్ ఉంటే, ఈ సినిమా విడుదలయ్యాక ఒక్కసారిగా పెరిగిపోయారని తెలుస్తోంది. ఇన్స్టాగ్రామ్ లో ఈమెకి ఇప్పుడు 30 లక్షల 70 వేలుకి పైగా ఫాలోవర్లు వున్నారు.

## 19న హనుమాన్ ట్రైలర్ విడుదల




టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం హనుమాన్. భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమాను రూపొందిస్తున్నట్టు తెలుస్తుండగా, ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్ హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. యూనివర్సల్ ప్రేక్షకులను సైతం ఆకట్టుకునే హై టెక్నికల్ వాల్యూస్‌తో కట్ చేసిన విజువల్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమా ట్రైలర్ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు తెగ వెయిటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సినిమా ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. హనుమాన్ ట్రైలర్ ను డిసెంబర్ 19న లాంఛ్ చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే ఈ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ఏషియన్ మహేష్ బాబు మాల్‌లో(ంఓః) నిర్వహించనున్నట్లు చిత్రయూనిట్ తాజాగా ప్రకటించింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పూజాను చంపేస్తామన్న వార్తలు పుకార్లే..






పూజా హెగ్డేను చంపేస్తామంటూ వచ్చిన ఫోన్ కాల్ నిజం కాదని ఆమె టీమ్ క్లారిటీ ఇచ్చింది. తాజాగా పూజాకు బెదిరింపు కాల్స్ వచ్చాయంటూ బాలీవుడ్ మీడియా కోడై కూసింది. దీనికి కారణం దుబాయ్‌లోని ఓ కార్యక్రమానికి వెళ్లారని.. అక్కడ గొడవ జరగడంతో కొందరు వ్యక్తులు ఆమెను చంపేస్తామంటూ బెదిరించారని బాలీవుడ్ మీడియాలో ఓ వార్త వచ్చింది. దీంతో ఆమె ఫ్యాన్స్ కంగారుపడి సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు. తాజాగా దీనిపై పూజా టీమ్ క్లారిటీ ఇచ్చింది. అలాంటిదేమీ లేదని స్పష్టం చేసింది. 'అసలు నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి తప్పుడు వార్తలను ఎందుకు ప్రచారం చేస్తారో అర్థం కాదు. ఇందులో ఎలాంటి నిజం లేదు. దయచేసి ఇలాంటి అవాస్తవాల ను నమ్మకండి' అని ఓ ప్రకటనలో పూజా హెగ్డే పీఆర్ టీమ్ తెలిపింది. దాంతో ఆమె. దీంతో పూజా అభిమానులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పూజాహెగ్డే తాజాగా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సినిమాలో కనిపించారు. త్రివిక్రమ్-మహేశ్‌ల కాంబోలో వస్తోన్న 'గుంటూరు కారం'లో మొదట ఆమెనే హీరోయినగా ఎంపిక చేశారు. పలు కారణాల వల్ల ఆమె ఆ చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం షాహిద్ కపూర్ హీరోగా మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్న ఓ బాలీవుడ్ చిత్రంలో పూజా నటిస్తున్నారు.

# సలార్‌కు ముందే బఘీరా టీజర్ విడుదల




'కేజీఎఫ్', కాంతారా చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ప్రస్తుతం సలార్ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాతో పాటు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. కన్నడ స్టార్ హీరో శ్రీమురళి హీరోగా హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న తాజా చిత్రం 'బఘీరా'. ఈ సినిమాకు 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కథ అందిస్తుండగా.. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను శ్రీమురళి పుట్టినరోజు కానుకగా డిసెంబర్ 17న ఉదయం 9.45 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఇక ఈ సినిమా శ్రీమురళికి గొప్ప పేరు తెచ్చిపెడుతుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది.

## నా సామిరంగాలో అల్లరి నరేశ్




చాలా రోజుల తర్వాత టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ చిత్రం 'నా సామిరంగ'. ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తుండగా.. విజయ్ బన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీనివాస్ చిట్టూరి నిర్మాత. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్‌ను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మరో స్టార్ కాస్ట్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అల్లరి నరేష్ అంజి అనే ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిపింది. ఈ విషయాన్ని తెలుపుతూ.. మా అంజి గాడ్ని పరిచయం చేస్తున్నాం లేదంటే మాటోచ్చేత్తది అంటూ రాసుకోచ్చింది. ఇక అంజి గాడికి సంబంధించిన స్పెషల్ ఇంట్రో ప్రోమోను రేపు ఉదయం 10.18 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మరోవైపు ఈ సినిమా నుంచి ఎత్తుకెళ్లిపోవాలనిపిస్తుందే సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ పాట చూస్తే.. హీరో హీరోయిన్ల మధ్య సాగే కలర్ ఫుల్ ట్రాక్ సినిమాకు హైలెట్ కానుందని విజువల్స్ చెబుతున్నాయి. ఈ మూవీకి ఆస్కార్స్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నాడు.

# ఈ 5గురి ప్లేయర్సే ఫ్రాంఛైజీల టార్గెట్




ఐపీఎల్ 2024 మినీ వేలానికి వేళాయే. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా ఈ వేలం జరగనుంది. ఈసారి 1,166 మంది ప్లేయర్స్ రిజిస్టర్ చేసుకోగా.. వీరిలో 830 మంది భారత క్రికెటర్లు ఉన్నారు. ఇక ఈ లిస్టులో 212 మంది క్యాప్డ్ ఆటగాళ్లు, 909 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ ఉన్నారు. ఐపీఎల్ 2024 మినీ వేలానికి వేళాయే. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా ఈ వేలం జరగనుంది. ఈసారి 1,166 మంది ప్లేయర్స్ రిజిస్టర్ చేసుకోగా.. వీరిలో 830 మంది భారత క్రికెటర్లు ఉన్నారు. ఇక ఈ లిస్టులో 212 మంది క్యాప్డ్ ఆటగాళ్లు, 909 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ ఉన్నారు. ఆ 5గురు ఆటగాళ్లు వరల్డ్‌కప్ హీరోస్ కాగా.. అన్ని ఫ్రాంఛైజీలు కూడా వారినే టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎంత ఖర్చైనా పర్లేదు.. తగ్గేదేలే అంటూ వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ ఐదుగురు ప్లేయర్స్ లిస్టులో వన్డే వరల్డ్‌కప్ 2023 ఫైనల్ హీరో ట్రావిస్ హెడ్ ముందున్నాడు. ఫైనల్‌లో భారీ సెంచరీతో ట్రోఫీని టీమిండియా నుంచి లాక్కున్న హెడ్.. ఫార్మాట్ ఏదైనా కూడా పరుగుల వరద పారిస్తాడు. ఇక అతడి దూకుడైన ఆటతీరే.. ఫ్రాంఛైజీలను ఆకట్టుకుంది. ఇతడి కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య పెద్ద వార్ జరగొచ్చు. లిస్టులో ఉన్న మరో ప్లేయర్.. రచిన్ రవీంద్ర. అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్‌తో వరల్డ్‌కప్‌లో అద్భుతంగా రాణించాడు. మెగాటోర్నీలో 578 పరుగులు సాధించి.. ఐపీఎల్ ఫ్రాంఛైజీల దృష్టిలో పడ్డాడు. ఆల్ రౌండర్ కోసం వెతుకుతున్న ఫ్రాంఛైజీలు ఇతడిపై కాసుల వర్షం కురిపించడం ఖాయం. 18 మంది ఆటగాళ్లు తప్పనిసరి: ఐపీఎల్‌లో ఒక జట్టులో 18 మంది ఆటగాళ్లు ఉండటం తప్పనిసరి. అంటే, వేలం తర్వాత ఏ ఐపీఎల్ జట్టు 18 మంది కంటే తక్కువ ఆటగాళ్లను కలిగి ఉండకూడదు. అయితే, ఇక్కడ గరిష్ఠంగా 25 మంది ఆటగాళ్లు ఉండడం తప్పనిసరి కాదు. అంటే 18 నుంచి 25 మధ్య మీకు కావలసినంత మంది ఆటగాళ్లు ఉండవచ్చు. వీళ్లిద్దరే కాదు.. దాదాపు 8 ఏళ్ల తర్వాత ఎంట్రీ ఇస్తోన్న ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్.. న్యూజిలాండ్ మిడిలార్డర్ బ్యాటర్ డారెల్ మిచెల్, దక్షిణాఫ్రికా పేసర్ గెరాల్డ్ కోయెట్జీ కోసం కూడా ఐపీఎల్ ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయ్. ఆర్సీబీ, కేకేఆర్, పంజాబ్, ముంబై జట్లు వీరి కోసం కాసుల వర్షం కురిపించే ఛాన్స్ ఉంది.

## మూతికి ప్లాస్టర్ వేసుకుని బ్యాటింగ్



సాధారణంగా టీమ్ కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునేందుకు కొందరు ప్లేయర్స్ గాయాలను సైతం పట్టించుకోకుండా క్రీజులోకి వస్తుంటారు.. కాలికి లేదా చేతికి లేదంటే తలకు గాయమైన సరే బ్యాటింగ్ కు వచ్చే ప్లేయర్స్ ను చూశాం.. కానీ, మూతికి తీవ్ర గాయమైనప్పటికి ప్లాస్టర్ వేసుకుని వచ్చిన ఓ ప్లేయర్ తన బ్యాటింగ్ తో టీమ్ ను గెలిపించేందుకు అద్భుతమైన పోరాటం చేశాడు. టీమ్ కోసం అతడు చేసిన పోరాటానికి నెట్టింట ప్రసంశలు కురిపిస్తున్నారు.అయితే, విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా సెమీ ఫైనల్ మ్యాచ్ లోబుధవారం) హర్యానా, తమిళనాడు టీమ్స్ పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్యానా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 293 రన్స్ చేసింది. హర్షిత్ రాణా సెంచరీ చేయగా యువరాజ్ సింగ్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆ తర్వాత భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు తమిళనాడు టీమ్ బరిలోకి దిగింది. ఇక, 14వ ఓవర్‌లో 53 రన్స్ దగ్గర మూడో వికెట్ పడిపోయింది. ఈ సమయంలో భీకర ఫామ్‌లో ఉన్న బాబా ఇంద్రజిత్ మూతికి ప్లాస్టర్ వేసుకుని బ్యాటింగ్ కు వచ్చాడు. అయితే, అతడు గత రెండు ఇన్నింగ్స్‌లో మధ్యప్రదేశ్‌పై 92, ముంబైపై శతకంతో రెచ్చిపోయాడు. 29 ఏళ్ల ఇంద్రజిత్ 10 బాల్స్ ఎదుర్కొన్న తర్వాత ఇబ్బంది పడ్డాడు. వెంటనే ఫిజియో గ్రౌండ్ లోకి వచ్చి చికిత్స ఇచ్చిన తర్వాత కాస్త కోలుకున్న ఇంద్రజిత్ టీమ్ కోసం నొప్పిని భరిస్తూ చాలా సేపు బ్యాటింగ్ చేశాడు. ఇంద్రజిత్ 71 బంతుల్లో 64 రన్స్ చేయగా అందులో 5 ఫోర్లు ఉన్నాయి. కాగా.. ఇంద్రజిత్ పోరాడినప్పటికీ మిగిలిన ఆటగాళ్లు విఫలం కావడంతో తమిళనాడు లక్ష్య ఛేదనలో 230 రన్స్ కు ఆలౌటైంది. దీంతో 64 పరుగుల తేడాతో హర్యానా విజయం సాధించింది. తమిళనాడు జట్టులో బాబా ఇంద్రజితే టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇక, ఇన్నింగ్స్ విరామ సమయంలో అతడు గాయపడినట్లు సమాచారం. బాత్రూమ్‌లో కాలు జారి కిందపడడంతో అతడి పెదవికి తీవ్ర గాయమైందని టాక్. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇంద్రజిత్ ను హస్పటల్ కు తీసుకువెళ్లాగా.. అతనికి కుట్లు పడినట్లు తమిళనాడు జట్టు కెప్టెన్ దినేష్ కార్తీక్ వెల్లడించారు.

## పాకిస్థాన్ క్రికెట్ పరువు తీయకండి!



పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా, పాకిస్తాన్ జట్ల ?మధ్య తొలి టెస్టు గురువారం ఆరంభం అయింది. టాస్ గెలిచిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకోవడంతో పాక్ బౌలింగ్ చేస్తోంది. ఆస్ట్రేలియా 55 ఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్ల నష్టానికి 230 రన్స్ చేసింది. డేవిడ్ వార్నర్ (124), స్టీవ్ స్మిత్ (29) పరుగులతో క్రీజులో ఉన్నారు. అయితే ఈ టెస్టులో పాక్ స్టార్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్‌కు చోటు దక్కపోవడం అందరని ఆశ్యర్యపరిచింది. ఫామ్‌లో ఉన్న రిజ్వాన్‌ను పక్కనపెట్టడంతో పాక్ ఫాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియా, పాకిస్తాన్ తొలి టెస్టు మ్యాచ్ ఆరంభానికి ముందే ఒక్కరోజు ముందే పీసీబీ తుది జట్టును ప్రకటించింది. మహ్మద్ రిజ్వాన్‌కు బదులుగా వెటరన్ వికెట్ కీపర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు పాక్ మేనేజ్‌మెంట్ ఛాన్స్ ఇచ్చింది. దాంతో పాక్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయంపై విమర్శల వర్షం కురిస్తోంది. పాకిస్తాన్ క్రికెట్‌ను ఫాన్స్, నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. అద్భుత ఫామ్‌లో ఉన్న రిజ్వాన్‌ను పక్కన పెట్టడం సరికాదని మాజీలు సైతం అంటున్నారు. ఈ ఏడాది కివీస్‌తో టెస్టు సిరీస్‌లో అద్భుతంగా ఆడిన మహ్మద్ రిజ్వాన్‌ను పక్కన పెట్టడంపై పాక్ క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించారు. 'ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఆపేయండి. పాకిస్తాన్ క్రికెట్‌ను అపహాస్యం చేయకండి' అని ఒకరు కామెంట్ చేయగా.. 'ఇదో చెత్త ఎంపిక. మహ్మద్ రిజ్వాన్‌ను కాదని సర్ఫరాజ్ మహ్మద్‌ను ఎలా ఎంపిక చేస్తారు?. పాకిస్థాన్ క్రికెట్ పరువు తీయకండి' అని ఇంకొకరు ట్వీట్ చేశారు. బాగా రాణించినా.. రిజ్వాన్‌కు అవకాశం ఇవ్వకపోవడం దారుణం, అదో చెత్త ఎంపిక అంటూ ఫాన్స్ ఫైర్ అవుతున్నారు. తొలి టెస్ట్‌కు పాక్ జట్టు: ఇమామ్ ఉల్ హక్, అబ్దుల్లా షఫీక్, షాన్ మసూద్ (కెప్టెన్), బాబర్ ఆజమ్, సౌద్ షకీల్, సర్ఫరాజ్ అహ్మద్ (కీపర్), సల్మాన్ అలీ అఘా, ఫహీమ్ అష్రాఫ్, షాహీన్ అఫ్రిది, అమీర్ జమాల్, ఖుర్రం షెహజాద్.

## రెండో అత్యున్నత క్రీడా పురస్కారం రేసులో మహ్మద్ షమీ



వన్డే ప్రపంచ కప్‌లో వికెట్ల పంట పండించి టీమిండియాను ఫైనల్ చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు స్టార్ పేసర్ మహ్మద్ షమీ. కేవలం 7 మ్యాచ్‌లు మాత్రమే ఆడినప్పటికీ 10.70 సగటుతో మొత్తం 24 వికెట్లు తీసి వరల్డ్ కప్ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. దీంతో షమీపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రపంచకప్‌లో మహ్మద్ షమీ అత్యుత్తమ ప్రదర్శనకు గుర్తింపుగా దేశ ప్రతిష్టాత్మక క్రీడా గౌరవం అర్జున అవార్డుకు అతని పేరు నామినేట్ అయ్యింది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అర్జున అవార్డుకు టీమిండియా పేసర్ మహమ్మద్ షమీ పేరును ప్రతిపాదించినట్లు సమాచారం . మంత్రిత్వ శాఖ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వెలువరించిన ఒక నివేదిక ప్రకారం.. దేశ రెండవ అత్యున్నత క్రీడా గౌరవానికి నామినీల జాబితాలో మొదట మహ్మద్ షమీ పేరు లేదు. అయితే అర్జున అవార్డు నామినేషన్స్‌లో టీమిండియా సీనియర్ బౌలర్ పేరును పరిగణనలోకి తీసుకోవాలని బీసీసీఐ క్రీడా మంత్రిత్వ శాఖకు ప్రత్యేక విజ్ఞప్తి చేసింది. దీంతో అర్జున అవార్డు రేసులో మహ్మద్ షమీ పేరు చేరనున్నట్టు సమాచారం. కాగా గతంలో 2021లో టీమిండియా క్రికెటర్ శిఖర్ ధావన్ అర్జున అవార్డుకు ఎంపికయ్యాడు. అలాగే విరాట్ కోహ్లి (2013), రోహిత్ శర్మ (2015), రవిచంద్రన్ అశ్విన్ (2014), రవీంద్ర జడేజా (2019) అర్జున అవార్డు గెలుచుకున్న వారిలో ఉన్నారు. ప్రపంచకప్ తర్వాత భారత జట్టుకు దూరంగా ఉన్నాడు మహ్మద్ షమీ. త్వరలోనే దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌తో మళ్లీ టీమ్‌లోకి అడుగుపెట్టనున్నాడు. ఫిట్‌నెస్‌పై సందేహాలున్నా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న 2 మ్యాచ్‌ల సిరీస్‌లో షమీ ఆడటం దాదాపు ఖాయం. షమీతో పాటు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు సౌతాఫ్రికాతో జరిగే టెస్టు సిరీస్ కోసం జట్టులో చేరనున్నారు.

## కోహ్లీ అద్భుతాలు చేస్తేనే విజయం




గత ఐదేళ్లలో టీమిండియా రెండుసార్లు ఆస్ట్రేలియా గడ్డపై విజయం సాధించింది. 16 ఏళ్ల క్రితం ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్ గెలిచింది. ఆ తర్వాత మూడుసార్లు ఓడిపోయిన తర్వాత 2021–22లో సిరీస్‌ను డ్రా చేసుకుంది. న్యూజిలాండ్‌లో కూడా గత కొన్నేళ్లుగా విజయం కోసం ఎదురు చూస్తున్నా.. అక్కడ జట్టు ఇంతకు ముందు రెండుసార్లు సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక ఒక్క దేశమే మిగిలి ఉంది. అదే దక్షిణాఫ్రికా. ఇక్కడ టీమ్ ఇండియా ఇప్పటి వరకు విజయం సాధించలేదు. మరి ఈసారి సక్సెస్ అవుతుందా? అయితే, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ జాక్వెస్ కల్లిస్ ప్రకారం ఓ ఆటగాడు రెచ్చిపోతే ఇది తప్పకుండా సాధ్యమవుతుందని, టీమిండియా తమ కల నెరవేర్చుకుంటుందని తెలిపాడు. దక్షిణాఫ్రికాలో తొలి టెస్టు సిరీస్ విజయం కోసం టీం ఇండియా ఇంకా ఎదురుచూస్తోంది. 2010–11లో అక్కడ సిరీస్‌ను డ్రా చేసుకోవడంలో భారత జట్టు విజయం సాధించింది. ఈ దేశంలో టీమ్ ఇండియా ఓటమిని ఎదుర్కోవాల్సిన అవసరం లేని సందర్భం ఇదే. అయితే కొన్ని సందర్భాల్లో, టీమ్ ఇండియా విజయానికి పోటీదారుగా నిలిచింది. కానీ, కొన్ని తప్పిదాల కారణంగా, అది కోల్పోయింది. ఇప్పుడు మరోసారి భారత జట్టు విజయ ధీమాతో అక్కడికి వెళుతోంది.డిసెంబర్ 26 నుంచి సెంచూరియన్‌లో ఇరు జట్ల మధ్య 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. టీమ్ ఇండియా ఈసారి కూడా పటిష్టంగా ఉంది. అయితే ప్రతిసారీలాగే, దక్షిణాఫ్రికాను దాని స్వంత మైదానంలో ఓడించడం చాలా కష్టమైన పని. ఈసారి టీమిండియా విజయం సాధించాలంటే ఒక ఆటగాడి పాత్ర అత్యంత కీలకమని, అది మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అని దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం జాక్వెస్ కల్లిస్ అభిప్రాయపడ్డాడు. కోహ్లి సారథ్యంలో భారత జట్టు 2018, 2021లో ఇక్కడికి వచ్చి రెండుసార్లు వచ్చింది. 2021–22లో టీమ్ ఇండియా ఆధిక్యంలోకి వెళ్లినా ఓడిపోయింది. కెప్టెన్‌గా, కోహ్లీ ఇందులో విఫలమైయ్యాడు. దక్షిణాఫ్రికా తరపున 13 వేలకు పైగా టెస్టు పరుగులు చేసిన వెటరన్ బ్యాట్స్‌మెన్ కల్లిస్, కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడని, దానిని దక్షిణాఫ్రికాలో కొనసాగించాలనుకుంటున్నాడు. భారత్ తరపున కోహ్లీ కీలక పాత్ర పోషిస్తాడని, టీమ్‌ఇండియా సిరీస్‌ను గెలవాలంటే, ఈ సిరీస్‌లో కోహ్లీ పటిష్ట ప్రదర్శన చేయడం చాలా ముఖ్యమని కల్లిస్ చెప్పుకొచ్చాడుదక్షిణాఫ్రికాలో విరాట్ కోహ్లీ ప్రదర్శన బాగానే ఉంది. క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ, స్టార్ బ్యాట్స్‌మన్ 14 ఇన్నింగ్స్‌లలో 2 సెంచరీలు మరియు 3 అర్ధ సెంచరీలతో సహా 719 పరుగులు చేశాడు. ప్రస్తుత భారత జట్టులో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు మరియు అతను మాత్రమే ఇక్కడ సెంచరీ చేయగలిగాడు. ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా బ్యాటింగ్ కచ్చితంగా కోహ్లిపైనే ఆధారపడి ఉంటుంది.

## కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యార్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్–2024 సీజన్‌కు ఇంకా మూడు నెలలుకు పైగా టైం ఉంది. అయితే, ఇప్పటి నుంచే ఐపీఎల్ గురించి ఫ్యాన్స్‌లో తెగ చర్చ కొనసాగుతుంది. అందులోనూ డిసెంబర్ 19న ఐపీఎల్ ఆక్షన్ ఉండడంతో క్రికెట్ ఫ్యాన్స్ ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు. చెన్నై, ముంబై జట్ల ఫ్యాన్స్ కు కెప్టెన్ ఎవరనేది అందరికి తెలుసు.. కెప్టెన్సీ విషయంలో ఈ రెండు జట్ల గురించి పెద్దగా చర్చ జరగదు.. కానీ, సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్ల సారథులు ఎవరు అనే దాన్నిపై క్రికెట్ అభిమానులు తెగ ఆసక్తి చూపిస్తుంటారు. ఎందుకంటే ఈ రెండు జట్లకు కెప్టెన్సీ మార్పు చాలా అవసరం.. ఇదే టైంలో కేకేఆర్ నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది.అయితే, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యరే కొనసాగుతాడని కేకేఆర్ సీఈఓ వెంకీ మైసూర్ వెల్లడించారు. శ్రేయాస్ గాయం కారణంగా గత సీజన్ లో ఐపీఎల్‌లో ఆడలేదు.. దీంతో ఆ సీజన్‌లో నైట్ రైడర్స్ టీమ్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం ఆరు మ్యాచ్‌లే గెలిచింది. ఇక, ప్రస్తుతం శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి కోలుకోని వరల్డ్‌కప్‌లోనూ అదరగొట్టడంతో వచ్చే ఐపీఎల్ సీజన్‌లో అయ్యర్‌కి కెప్టెన్సీ బాధ్యతలను కేకేఆర్ యాజమాన్యం అప్పగించింది. ఇక, వైస్ కెప్టెన్‌గా నితీశ్‌రాణాను ఎంపిక చేసింది.

## ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి



**శంషాబాద్ :** శంషాబాద్ ఓఆర్ఆర్ ఔటర్ రింగ్ రోడ్డుపై డిసిఎం వాహనం బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్ద గోల్కొండ వద్ద జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న రూలర్ పోలీసులు ఎండి మొహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రూలర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఎండి మొహమ్మద్ తండ్రి లతీఫ్ వృత్తి రీత్యా డ్రైవర్ గా పని చేస్తున్నాడు కందుకూర్ మండల్ గుమ్మడి వెల్లి గ్రామానికి చెందిన ఎండి మహమ్మద్ గురువారం ఉదయం ఎనిమిది గంటలకు తన వాహనం డీసీఎం ఆర్ఎంసి ప్లాంట్ లో నడుపుతున్నాడు. డీసీఎం వాహనం నడుపుతూ తోటి కంపెనీలో పనిచేసే నలుగురి లేబర్ లను తీసుకొని తుక్కుగూడ ఓఆర్ నుండి శంషాబాద్ వస్తుండగా మార్గమధ్య పెద్ద గోల్కొండ వద్దకు రాగానే వెనకాల నుండి మరో వాహనం డీసీఎం 8281 డీసీఎం ఐచర్ వాహనం తాను నడుపుతున్న వాహనాన్ని వెనుకాల నుండి బలంగా గుద్దడంతో డీసీఎం వాహనానికి వెనకాల ఉన్న కాంక్రీట్ పంప్ రెండు బోల్తాపడి వాహనం లో ఉన్న నలుగురు వ్యక్తులలో ఒకరు సూరజ్ కుమార్ 20 సం, శోభానాథ్ కిందపడి తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు మిగతా ముగ్గురు అరుణ్ కుమార్, విక్రమ్, జగదీష్, వ్యక్తులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఇట్టి ప్రమాదానికి కారకుడైన వారిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు తెలిపారని తెలిపారు. ఈ సంఘటనపై ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com